# కర్నూలు । నంద్యాల వార్త

23 ఫిబ్రవరి 2026 సోమవారం పేజీలు 4


# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం : మంత్రి టీజీ భరత్..




**కర్నూలు హాస్పిటల్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని ఎ.క్యాంపులోని ఆయన విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన 179వ వర్ధంతి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల అన్యాయాలపై ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన పోరాటం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. అలాగే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నుంచి ఆత్మగౌరవంతో జీవించడం నేర్చుకోవాలని తెలిపారు. గొప్ప వ్యక్తుల జీవితాలపై నేటి తరం విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. కర్నూల్ నగరంలోని పురావస్తు శాఖ మ్యూజియంను మరింత అభివృద్ధి చేసి ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో పాటు గొప్ప వ్యక్తులను అక్కడ ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉయ్యా లవాడ నరసింహారెడ్డి సేవా సమితి అధ్యక్షులు విజయమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, కార్పొరేటర్ పద్మలత పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కుమారస్వామికి ఆత్మీయ స్వాగతం

**: ఎయిర్‌పోర్టులో జిల్లా అధికారుల స్వాగతం**
**: జోగులాంబ అమ్మవారి, రాఘవేంద్ర స్వామి దర్శనానికి పర్యటన**

**కర్నూలు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి కర్నూలు ఎయిర్‌పోర్టుకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా మంత్రికి ఆత్మీయ స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ అమ్మవారి దేవాలయం మరియు మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దేవాలయం దర్శనం నిమిత్తం మంత్రి కర్నూలుకు చేరుకున్నారు. అనంతరం రోడ్డు మార్గంలో అలంపురం బయలుదేరి వెళ్లారు. అక్కడ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. జిల్లాలో ఏర్పాటు కానున్న పరిశ్రమలు, ఇతర అభివృద్ధి పనుల పురోగతి అంశాలపై కలెక్టర్ మంత్రికి సమగ్రంగా వివరించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టనున్న పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డీఎస్పీ బాబు ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# కర్నూలులో.. కీచక టీచర్..!

- విద్యార్థిని పట్ల టీచర్ అసభ్య ప్రవర్తన
- దేహశుద్ధి చేసిన తల్లిదండ్రులు
- విచారణకు ఆదేశించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- టీచర్‌ను రక్షించే ప్రయత్నంలో విద్యాశాఖ అధికారులు
- బ్యాడ్ టచ్ వాస్తవమే.. కానీ పొరపాటు
- దాడి చేసినందుకు కేసు పెడతామంటూ బాధితులను భయపెట్టారా..?

**కర్నూలు, ప్రభాతవార్త :**

కామాంధుడైన ఓ ఉపాధ్యాయుడు తన విద్యార్థిని పట్ల అసభ్యంగా వ్యవహరించారు.. తల్లిదండ్రులు దేహ శుద్ధి చేశారు.. విషయం అలా ఇలా వెళ్లి.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వరకు వెళ్ళింది. ఆయన విచారించాలని సూచించారు. అయితే డీఈవో కార్యాలయ అధికారులు జరిగిందే వాస్తవమే.. పొరపాటున టీచర్ చేయి తగిలింది కానీ.. సదరు ఉపాధ్యాయుడు శ్రీరామచంద్రుడు అంటూ నివేదిక ఇచ్చారు. ఆ నివేదిక ఇవ్వడానికి ఎలాంటి ప్రలోభాలు పని చేశాయి అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉపాధ్యాయుడిపై దాడి చేసినందుకు పోలీస్ కేస్ పెడతామని బాధితులను బెదిరించినట్లు కూడా తెలుస్తోంది. అధికారులకు విద్యార్థినిల రక్షణ పట్ల ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అనే ప్రశ్న కూడా వినిపిస్తోంది.










కర్నూలు నగరంలోని పాత కంట్రోల్ రూమ్ ఎదురుగా ఉన్న మున్సిపల్ పాఠశాలలో ఒక టీచర్ అసభ్యంగా ప్రవర్తించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈనెల 18వ తేదీన పాఠశాలలోని ఒక విద్యార్థిని పట్ల అక్కడి హిందీ మాస్టర్ అసభ్యంగా ప్రవర్తించాడు. విద్యార్థినులను మందలించే విష యంలో ఆ ఉపాధ్యాయుడు నీచంగా ప్రవర్తించాడు. ఒక విద్యార్థిని పట్ల మాత్రమే అసభ్యంగా ప్రవర్తించి తగలకూడని చోట కొట్టాడు. ముమ్మాటికీ అది బ్యాడ్ టచ్. ఆ విద్యార్థిని ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు చెప్పింది. తల్లిదండ్రులు ఆగ్రహంతో పాఠశాలకు వచ్చి టీచర్ పై దాడి చేసి టీచర్ కు దేహ శుద్ధి చేశారు. ఈ విషయం జనసేన పార్టీ కార్యకర్తలైన జనసైనికులు గుర్తించి జనవాణి కార్యక్రమం ద్వారా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కర్నూలు జిల్లా ఉన్నతాధికారులకు తో మాట్లాడి ఈ విషయంపై విచారించాలని సూచించారు.

కర్నూలు జిల్లా డీఈవో సుధాకర్ డిప్యూటీ డిఈఓ శ్రీధర్ ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించారు. విచారణలో టీచర్ అసభ్యంగా ప్రవర్తించడం వాస్తవమే అని తేలింది. అదేవిధంగా తల్లిదండ్రులు దాడి చేసిన విషయం వాస్తవమేనని తేలింది. అయితే టీచర్ చేయి పొరపాటున తగలకూడని చోట తగిలిందని.. అతను సచ్చీలుడు అని తేల్చారు. ఆ మేరకు నివేదిక ఇచ్చారు. బాధిత విద్యార్థినితో వీడియో వాయిస్ తీసుకొచ్చారు. అదే క్రమంలో సహచర టీచర్లతోనూ అతను చాలా మంచివాడు అంటూ స్టేట్మెంట్ లు తీసుకొచ్చారు. అంతేగాక విద్యార్థిని తల్లిదండ్రులతో కూడా టీచర్ కు అనుకూలంగా స్టేట్మెంట్ తీసుకొచ్చారు. అది ఏదో చిన్న పొరపాటు అనే విధంగా వివరాలు సేకరించి నివేదిక రూపంలో డిఇఓ కు అందించారు. ఇందులో డి ఈ ఓ కార్యాలయ అధికారులు విచారించారా జరిగిన వాస్తవాన్ని అవాస్తవంగా తీర్చిదిద్దారా..

• వివరాలు 2లో

## కోర్టు విధుల బహిష్కరణ.. ఎస్పీకి ఫిర్యాదు

**- న్యాయవ్యాది పవన్ ఘటనపై బార్ అసోసియేషన్ నిర్ణయం**

**కర్నూలు లీగల్,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** న్యాయవాది ఎం. పవన్ కుమార్ పై శనివారంన 4వ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చేసి విచక్షణ రహిత కొట్టిన సంఘటన జరిగింది. ఈ ఘటనపై తదపరి చర్యలు తీసుకోవడానికి ఆదివారం రోజున జిల్లా బార్ అసోసియేషన్ సమావేశం నిర్వహించు కుంది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి మాట్లాడుతూ పోలీసు స్టేషన్కు విచారణ నిమిత్తం వచ్చిన న్యాయవాది పవన్ కుమార్పై సర్కిల్ ఇన్స్పెక్టర్ తీవ్ర పదజాలాలతో అవమా నకరంగా దూషించడమే కాకుండా శారీరకంగా దాడి చేయడం దుర్వవహారం అని ఖండించారు. దీనిపై సోమవారం రోజున ఎస్పీకి ఫిర్యాదు చేసి, కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఈ సంఘటనపై పాదర్శకంగా విచారణ చేపట్టి, సీఐపై తగిన చర్యలు తీసుకోవాలనే కోరనున్నట్లు తెలిపారు. విధుల నిమిత్తం పోలీస్ స్టేషన్కు వచ్చిన న్యాయ వాదులపై ఇలాంటి దాడులకు పాల్పడటం హేయమైన చర్యని అన్నారు. ఒక న్యాయవాదిపై ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యుడి పరిస్థితి ఏంటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ సెక్రటరీ ఎం వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు, జూనియర్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ముందుకు మూడు అడుగులు.. వెనుకకు.. ఆరడుగులు..!

**: రిలే నిరాహార దీక్షకు 100 రోజులు**





**ఆదోని విద్యా ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలోని అత్యంత వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన ఆలూరు ఎమ్మిగనూరు మంత్రాలయం పత్తికొండ నియోజకవర్గం కలిపి ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని గత వంద రోజుల నుండి జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు నే టితో వంద రోజులు పూర్తి అవుతుంది ఈ ఉద్యమానికి మేధావులు విద్యార్థులు ఉద్యోగులు వ్యాపారస్తులు అన్ని వర్గాల ప్రజలు పూర్తిగా తమ సహకారాలు అందించి విజయవంతంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారు జిల్లా ఉద్యమాన్ని ఐదు నియోజకవర్గాల్లో ప్రజల్లోకి తీసుకు వెళ్లిన జేఏసీ నాయకులు ఈ ప్రాంత ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు అధికార పార్టీ నాయకులను ఉద్యమానికి వుతమునిచ్చేలా సమాయుక్తపరచడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్న వారు మాత్రం సహకరించడం లేదని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి జనవరి 24న జరిగిన డివిజన్ బందు లో అధికార పార్టీ పాల్గొనకపోవడం బిజెపి సొంతంగా కార్యక్రమాలు నిర్వహించడం ఈ విమర్శలకు బలం చేకూరుతుంది అయితే అధికార పార్టీకి తమ అధిష్టానం నుండి జిల్లా ఏర్పాటుకు ఎలాంటి సానుకూల సంకేతాలు రానం దున వారు వెనకడుగు వేస్తున్నారు ప్రజల ఆకాంక్షను దృష్టిలో పెట్టుకొని స్థానిక అధికార పార్టీ నేతలు ఉద్యమాన్ని పక్కకుతోవ పట్టించడానికి ఆదోని మున్సిపాలిటీకి కార్పొరేషన్ స్థాయి కల్పిస్తామని అలాగే ఆదోని పట్టణం అభివృద్ధికి 50 కోట్ల నిధులను మంజూరు చేయిస్తామని మభ్యపెట్టే ప్రయత్నాలు ఇందుకు నిదర్శనం కానీ ప్రజల ఆకాంక్ష మేరకు తాము ఆదోని జిల్లా కేంద్రంగా మిగిలిన నాలుగు నియోజకవర్గాలను కలుపుకొని ఏర్పాటు చేయడానికి మాత్రమే సుముఖంగా ఉన్నామని జెఏసీ నేతలు కరాకండిగా తేల్చి చెప్పారు ముఖ్యమంత్రి ఎమ్మిగనూరు పర్యటన సందర్భంగా తమను ముఖ్యమంత్రి తో భేటీ ఏ ఇస్తామని చెప్పిన స్థానిక నాయకత్వం ఎమ్మిగనూరు కు వెళ్లిన జేఏసీ నాయకులను అరెస్టు చేసి సీఎం పర్యటన ముగిసే వరకు స్టేషన్ లోనే ఉంచడం దురదృష్టకరమని జేఏసీ నేతలు వాపోతున్నారు ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వాలని కోరిన విద్యార్థి నాయకులను విచక్షణ రహితంగా పోలీసులు ఈడ్చుకెళ్లి పోలీస్ స్టేషన్లో ఉంచడం ఎంతవరకు సబబు అని జేఏసీ నాయకులు అంటున్నారు దీంతో అధికార పార్టీకి ఆదోనిని జిల్లా చేయడం ఏమాత్రం ఇష్టం లేనట్లు కనబడుతుందని వారు అంటున్నారు జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు నూరు అహ్మద్ మాట్లాడుతూ ఉద్యమం మొదటి నుండి ఈ ప్రాంతంలోని ఎమ్మెల్యేలను మాజీ ఎమ్మెల్యే లను ప్రజాప్రతినిధులను కలిసి జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలని కోరిన వారి నుండి ఎలాంటి స్పందన కనిపించలేదని ప్రజలు అన్ని గమనిస్తున్నారని సరైన టైంలో స్వార్థ రాజకీయా నాయకులకు తగిన గుణపాఠం చెబుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు జేఏసీ నాయకులు రఘురామయ్య మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పాటుకు అన్ని అర్హతలు ఉన్నా కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వలాభం కోసం ఉద్యమాన్ని నీరు కార్చే ప్రయత్నం చేస్తు న్నారని.. పెద్ద ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించి వంట వార్పు అలాగే 100 పూర్ణకుంభాలతో మహిళలు ర్యాలీ నిర్వహించడానికి జెఏసి పెద్ద సన్నాహాలు చేసిందని రానున్న రోజుల్లో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన అన్నారు

## మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆస్తుల వేలం..!

**కర్నూలు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** వైసీపీ నాయకురాలు మాజీ ఎంపీ బుట్ట రేణుక ఆమె భర్త నీలకంఠకు చెందిన కోట్ల రూపాయల ఆస్తులను వేలం వేయడానికి ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ నిర్ణయం తీసుకోవడం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. బుట్ట ఇన్ఫ్రాస్ట్రక్చర్, బుట్ట కన్వెన్షన్ సర్వీసెస్, మేరేడియాన్ ఎడ్యుటెక్ సంస్థల పేరుతో గతంలో వీరు తీసుకున్న 340 కోట్ల రుణం వడ్డీలతో కలిపి ప్రస్తుతం 782 కోట్ల భారీ బకాయిగా మారింది. ఈ బకాయిల వసూలు కోసం వారు తనకబెట్టిన అత్యంత ఖరీదైన ఆస్తులు కూకట్పల్లిలోని మెరిడియన్ స్కూల్ సుమారు 65 కోట్లు బంజారా హిల్స్లోని స్కూల్ భవనం ఫర్నిచర్ కంప్యూటర్లతో పాటు మాదాపూర్ సమీపంలోని ఖానామెట్ లో ఉన్న 725 చదరపు గజాల ఖాళీ స్థలం మరియు ప్రసిద్ధ బుట్టా కన్వెన్షన్ సెంటర్లను మార్చి 24న..



• వివరాలు 2లో

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**జూపాడుబంగ్లా,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని 80-బన్నూరు గ్రామంలో గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా పథకం కింద మంజూరు అయిన రూ.41.10 లక్షల నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓహెచ్ఎస్సార్ ట్యాంక్‌ను నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతు నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నియోజకవర్గంలో ఎక్కడ కూడ నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, కడియం వెంకటేశ్వర్లు యాదవ్, పరమేశ్వర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, పిక్కిలి శ్రీనువాసులు, శేఖర్‌గౌడ్, కాతా రమేష్‌రెడ్డి, గుండం రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు చారెడు.. విధులేమో బారెడు..!

**జీతాలేమో గొర్రెతోకంత విధులేమో బారెడంతా. చాలి చాలని జీతాలతో అర్ధాకలితో అలమటిస్తూ విధుల నిర్వహించడంలో ముందు వరుసలో ఉంటున్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి సర్వే లో వారే. పథకాల అమలులోనూ వీరే. దశాబ్దాల తరబడి అరకొర వేతనాలతో ఓ రకంగా వెట్టిచాకిరీ చేస్తున్నారు. పేదవారి పిల్లలకు వీరే అదిగురువులని చెప్పక తప్పదు. వారెవరో తెలుసా వారే అంగన్వాడీ కేంద్రాలలో పనిచేసే టీచర్లు, ఆయాలు. పేరుకే టీచర్లు, ఆయాలు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగ గుర్తించి జీతాలు పెంచాలని, తమజీవన ప్రమాణాలు పెంచలనే పోరాటాలు అరణ్య రోదనలు అయ్యాయని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.**



**కర్నూలు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సేవలను గుర్తించకుండా వారికి అన్యాయం చేస్తూనే వున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజా నిర్ణయాల ప్రకారం అంగన్వాడీ సిబ్బందికి నెలకు సుమారు రూ.11,500 గౌరవ వేతనం అందిస్తోంది. అంగన్వాడీ సహాయకులకు (ఆయాలు) రూ.7000 అందిస్తోంది. సుమారు లక్షా పదివేల మంది అంగన్వాడీలకు ఈ వేతనం అందుతోంది. నేడు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు చూస్తుంటే ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చే ఈ వేతనాలు మా కడుపులు నింపడంలేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మాతో వెట్టి చాకిరి చేయంచుకుంటూ గౌరవ వేతనం చెప్తూ మా ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వాలు పాటుపడటంలేదని వాపోతున్నారు. సొంత ఇల్లు లేని పేద అంగన్వాడీ

• వివరాలు 2లో

## నయన మనోహరం.. జోడు రథోత్సవం..!

**- కన్నుల పండువగా సాగిన సిద్ధలింగేశ్వర, గాదిలింగేశ్వర స్వాముల జోడు రథోత్సవ ఉత్సవాలు**
**- గూళ్యంలో మార్మోగిన గాదిలింగేశ్వర నామస్మరణ**

**హాలహర్వి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త;** మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో ఆదివారం శ్రీ సిద్ధలింగేశ్వర, గాదిలింగేశ్వరస్వాముల జోడు రథోత్సవాల ఉత్సవాలు కన్నుల పండువగా సాగింది. ముందుగా ఉదయం స్వాములవారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతిపూజ తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వమించారు. అనంతరం స్వాములవారికి మంగళహారతులు, కోలాట, నందికోలు, ఖడ్గ ప్రదర్శన తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వాములవారికి గొడుగులతో గాదిలింగేశ్వర నామస్మరణతో గండ దీపోత్సవాలతో రథాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కుంభోత్సవం ఊరేగించారు. నందికోలు, కోలాట, గొరవయ్యల నృత్యాలు భక్తులను కనువిందు చేస్తాయి. ఉత్సవమూర్తులు పల్లకిలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామ పెద్దలు రఘునందనగౌడ్, రాఘవేంద్రస్వామి మేళతాళాలతో స్వాములవారి అఖండ పూల మాలలు ఊరేగించారు. అనంతరం రథశాల వద్ద ఆలయ కమిటీ ఈఓ రాధాకృష్ణ, అర్చక వేద పండితులు రథాంగ పూజ, రథ హోమం, అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. జై సిద్ధలింగేశ్వర, గాదిలింగేశ్వర అంటూ ఉత్సవమూర్తులను రథంపైకి చేర్చారు. ఆలయ కమిటీ ఈఓ రాధాకృష్ణ, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సీఐ రవిశంకర్, హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు పూజారి మల్లన్న, ప్రకాష్, యల్లప్ప, వీరేషప్ప, కుమార్ తదితరులు రథోత్సవ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సాత్వికబలిగా కొబ్బరికాయ, గుమ్మడికాయలను సమర్పించారు. భక్తులు జయ జయ ధ్వనులతో రథ చక్రాలు ముందుకు కదిలాయి. రథోత్సవం ముందు కళళకారులు నృత్యాలు, కోలాట, డప్పు వాయిద్యాలు, కళా రూపాలు, గొరవయ్యల భాజ భజంత్రీలు, వివిధ కళాకారుల నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. రథంపై విహరిస్తున్న స్వామివార్లను భక్తులు కనులారా దర్శించి నీరాజనాలు సమర్పించారు. జయహో గాదిలింగేశ్వర, జయహో సిద్ధలింగేశ్వర అంటూ స్వాములవారిని కీర్తించారు. రథాలను ఎదురు బసవన్నగుడి వరకు లాగారు. అక్కడ బసవన్నకు పూజలు చేసి తిరిగి రథాన్ని యదాస్థానానికి లాగారు. జోడు రథోత్సవ ఉత్సవాలను తిలకించేందుకు ఆంధ్ర, కర్ణాటక నుంచి భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డీఎస్పీ వెంకటరామయ్య, ఆలూరు సీఐ రవిశంకర్, హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు, 250 మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహించారు.



**- కాలినడకన వచ్చే భక్తులకు అన్నదానం**

గూళ్యం గ్రామంలో జోడు రథోత్సవ ఉత్సవాలను తిలకించేందుకు కాలినడకన వచ్చే భక్తులకు హాలహర్వి, బాపురం, కర్ణాటకలో బసరకోడు, సింధువాళం తదితర గ్రామాల్లో కాలినడకన వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీల ప్రవర్తన చాల అభ్యంతరకరం : ఎంపీ

**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధిః** శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీల ప్రవర్తన చాల అభ్యంతరకరం, సిగ్గుచేటని శ్రీవేంకటేశ్వరస్వామిని వైసీపీ రాజకీయాల్లోకి లాగడం, వాడుకోవడం బాధేస్తుందని పార్లమెంటు సభ్యురాలు, లోక్‌సభ టీడీపీ డిప్యూటి ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డి శబరి పేర్కొన్నారు. ఆదివారం భారత తొలి తిరుగుబాటు యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళ్లు అర్పించి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. వెంకటేశ్వరస్వామిని నల్లరాయి అన్న నాస్తికుడు భూమన కరుణాకర్‌రెడ్డికి టీటీడీ చైర్మన్ ఇచ్చి వైసీపీ ఎంతో పాపం మూటకట్టుకుందన్నారు. మరో వైసీపీ నేత టీటీడీ చైర్మన్‌గా ఉన్న వైవి సుబ్బారెడ్డి తిరుమలలో గోవిందనామం బదులు బైబిల్ చేతపట్టుకుని జగన్ రక్షకా అంటూ తిరుగుతారన్నారు. వైసీపీ పాలనలో దేవుళ్ళకు దేవాలయాలకు రక్షణ లేకుండా చేశారని విమర్శించారు. శ్రీరాముడి తలతీసి ఎత్తుకెళుతారు దేవుడి రథం తగలబెడతారు. ఆ మహాపాపం వల్లే వైసీపీ 11 సీట్లకు పడిపోయింది అయినా వైసీపీ మార్పురాలేదు. ఉమ్మడి పాలనలో ప్రజాపాలన చేస్తున్నాం కాబట్టి మీకు భయమేసో _ందని ఇది నిజం మీ వైసీపీ పతనం మొదలైందని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు.




## దేవుడిని రాజకీయాలకు వాడుకోవడం దురదృష్టకరం

**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధిః** దేవుడిని రాజకీయాలకు వాడుకోవడం దురదృష్టకరమని బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో అభిరుచి మధు తీవ్ర వ్యాఖ్యాలు చేశారు. వైసీపీ, కాంగ్రెస్ పార్టీలు క్యాన్సర్ లాంటి పార్టీలని ప్రజల విశ్వాసాలతోల రాజకీయాలు చేస్తున్నాయన్నారు. కలియుగదైవం శ్రీవెంకటేశ్వరస్వామిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్య అని అభిరుచి మధు అగ్రహాం వ్యక్త చేశారు. గతంలో ఏడు కొండలు కాదు మూడు కొండలు అన్న వ్యాఖ్యాల కారణంగా స్వామివారి ఆగ్రహానికి గురైన విషయాన్ని ప్రజలు మరువలేదన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు మండల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సాగు నీటి ప్రాజెక్ట కోసం మీరు ఏమైనా చేశారా..!?



**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** వైస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సతీష్ రెడ్డి రాక రాయలసీమ సాగు నీటి ప్రాజెక్టులకి జరుగుతున్న అన్యాయం గురించి మాట్లాడుతూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోవడం వలన రాయలసీమ ప్రాంతానికి పోతిరెడ్డి పాడు నుండి ఎప్పటికి నీటిని సాధించలేమని కాబట్టి రాయల సీమ నాయకులుఅందరూ ముందుకువచ్చి పోరాడా ల్సి న సమయం ఆసన్నమైందని వైస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సతీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రస్తుత పరిస్థలను నేను పులివెందులలో రాజశేఖర్ రెడ్డి మీద జగన్ మీద పోటీ చేసిన అనుభవంతో చెప్తున్నా, నాకు ఏనాడూ మతం మీద రాజకీయాలు చేయాల్సి న అవసరం రాలేదు. ఇప్పటికైనా మత రాజకీయలు మాను కోవాలని హెచ్చరించారు. వైస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపేయడం వలన రాయలసీమ ప్రాంతానికి జరిగే నష్టం వివరించారు దివంగత నేత వైస్ రాజశేఖర్ రెడ్డి ని కొనియాడుతూ ఆయన పుణ్యామా అని ఎస్.ఆర్.బి.సి. నుండి నీరు పుష్కలంగా వచ్చేవి. ఇప్పుడు చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి ఇద్దరు కలిసి రాయలసీమ ను ఎడారి చేస్తున్నారు అని వాపోయారు. వైస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరు లో 2019 లో గుండ్రేవుల ప్రాజెక్ట్ కి ఫౌండేషన్ వేశారు. ఇప్పుడు దాని పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు? జగన్ మోహన్ రెడ్డి వచ్చాక గుండ్రేవుల ప్రాజెక్ట్ పూర్తి చేస్తారు అని హామీ ఇచ్చారు అంటే చేస్తారు. ఇలాంటి ప్రాజెక్ట్ ల గురించి ప్రజలు ప్రశ్నిస్తారని మతం మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. మీరు అధికారం లో ఉన్నప్పుడు ఎన్ని గుడులు పడగొట్టారు? వాటిని మళ్ళీ మీరు పునర్నించారా? జగన్ మోహన్‌రెడ్డి వచ్చాక దేశమంతా వెంకటేశ్వర స్వామి గుడులు కట్టించారు. మరి మీరు హిందువుల కోసం ఎన్ని గుడులు కట్టించారు అని విమర్శించారు. రాజకీయాల కోసం ఇంత దిగజారి దేవుళ్ళ మీద రాజకీయం చేస్తున్నారు. మీరు పీఠధిపతులతో మాట్లాడించండి, మీటింగ్ లు పెట్టి గుడులు కడగండి, హిందూ వ్యతిరేక పార్టీ అని బురద జల్లండి అని మీ పేపర్ లోనే వచ్చింది. ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తే మీకు పుట్టగతులు ఉండవని ముఖ్యంగా లోకేష్ కు హెచ్చరించారు. పత్తికొండ మాజీ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ సాగు నీటి ప్రాజెక్ట కోసం మీరు ఏమైనా చేశారా? నారా లోకేష్ మీ నాన్న చరిత్రలో ఏదైనా గుర్తుండి పోయేలా చేయాలి. కానీ ఎంతసేపు రెడ్ బుక్ రాజ్యాంగం మీద మాత్రమే వీళ్ళ ధ్యాస ఉంది అని విమర్శించారు. ఇప్పటి పరిస్థితులలో ఆడపిల్ల పుట్టింది అంటే భయపడే పరిస్థితి వచ్చింది అని విమర్శించారు. కార్యక్రమం లో కర్నూలు ఉమ్మడి జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## జీతాలు చారెడు.. విధులేమో బారెడు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కార్యకర్తలు ప్రభుత్వం అందించే గృహనిర్మాణ పథకాలు వీరి దరిచేరడంలేదు. అంగన్వాడీలు క్షేత్ర స్థాయిలో గర్భిణి బాలింతలు , చిన్న పిల్లల ఆరోగ్యం, పోషణ విషయంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అయినా ప్రభుత్వాలు అందించే జీతాలు ఏపాటికి సరిపోతాయి. వేల మంది కార్యకర్తలకు సమాన పనికి సమాన వేతనం అనే సూత్రం అమలు కాకపోవడం వారి జీవన ప్రమాణంపై శాపంగా మారింది. చాలా ఏళ్లుగా అంగన్వాడీ కార్యకర్తలను.. సహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సమాజం కోసం పనిచేసే మమ్ములను గౌరవ వేతనం పేరిట కడుపు కొడుతున్నారని, ఆందోళనలు దిగినా ప్రభుత్వాలు దిగిరావడంలేదు. అంగన్వవాడీలకు ఇటీవల గుజరాత్ హైకోర్టు వారి సేవలను గుర్తించి వారికి కనీస గ్రూప్ సి లేద గ్రూప్ డీ స్థాయి సమానంగా వేతనం అందించాలని తీర్పులు వచ్చాయి. అయినా నేటి ప్రభుత్వాలలో చలనం లేదు. 2022లో సుప్రిం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్ వాడీ కార్యకర్తలు గ్రాట్యుటీ పొందడానికి అర్హులని తేల్చి చెప్పింది. వారిని కేవలం వాలెంటీర్లుగా కాకుండా ఉద్యోగులుగా గుర్తించే దిశగా ఒక పెద్ద అడుగు ముందుకు పడిందని కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసినా ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. పట్టణ ప్రాంతాలు అంగన్వాడీ కేంద్రాల భవనాలు అద్దెలు పెరగడం వాటి బకాయిలు ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడం, సొంత డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇటీవలే డిజిటలైజేషన్, స్మార్ట్ ఫోన్ల రకరకాల యాప్ల ద్వారా సమాచారాన్ని నమోదు చేయాల్సి రావడం పెద్ద సవాలుగా మారింది. సర్వర్ల సమస్యలు, ఫోన్ల పనితీరు సరగా లేకపోవడంతో పని గంటలు సైతం పెరిగిపోతున్నాయి. ఐడీఏస్ పనులతోపాటు ప్రభుత్వం పథకాలు సర్వేలు తమ ఎన్నికల విధులు ఇతర సామాజిక సర్వే పనులు పెరగడంతో పని ఒత్తిడి పెరిగి వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తున్నాయి. సమాజంలో గర్భిణులు, బాలింతలు, పిల్లల ఆరోగ్యం తదితర సామాజిక సేవలందిస్తున్నా సరైన గౌరవం లభించడంలేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీసం రూ.26,000 వేతనం అందించాలని పోరాడు తున్న ప్రభుత్వ చెవులకు వినిపించడంలేదు. అంగన్ వాడీ కేంద్రాలలో సాగునీరు, మరుగుదోడ్ల సరైన భవనాలు లేకపోవడం పిల్లలకు అసౌకర్యం కలుగుతోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో సుమారు 1,827 కేంద్రాలకు సొంత భవనాలు లేవు. ఇరుకైన గదులలో సరైనా గాలీ వెలుతురు లేని అద్దె ఇళ్లల్లో కేంద్రాలు నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్ల రెండు కేంద్రాలు ఒకే భవనంలో నిర్వహిస్తున్నారు. విద్యుత్ బిల్లులు, గ్యాస్‌బిల్లులు సకాలంలో అందకపోవడంతో కార్యకర్తలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తోంది. తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ కార్యకర్తలు, సహాయకులు పోరుకు సిద్ధం అవుతున్నారు. గత ప్రభుత్వం అంగన్వాడీలకు పూర్తి అన్యాయం చేసిందని కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం మా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

## కర్నూలులో.. కీచక టీచర్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అనేది అర్థం కాని పరిస్థితి. ఇక్కడ జరిగిందేమంటే సదరు ఉపాధ్యాయుడు అలా ప్రవర్తించినట్లు అంగీకరించాడు. అయితే తాను ఉద్దేశపూర్వకంగా ఏమి చేయలేదని విద్యార్థిని మందలించే క్రమంలో తన చేయి తగిలిందని తనకు ఎలాంటి దుర్దేశం లేదని చెబుతూ... ఇది మొదటి తప్పుగా క్షమించాలని రాతపూర్వకంగా ఇచ్చినట్లు డీఈవో సుధాకర్ చెబుతున్నారు. టీచర్ చేసిన నీచమైన పనికి విద్యార్థిని బాధపడటంతో... ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు చెప్పుకుని ఏడ్చింది. పాప మాటలు విన్నవారు ఆగ్రహంతో దాడి చేశారు. మరి చిన్న పొరపాటు అయితే విద్యార్థిని బాధపడుతుందా.. తల్లిదండ్రుల ఆగ్రహంతో ఊగి పోతారా.. ఈ విషయంలో విద్యార్థిని తల్లిదండ్రులు ఉపాధ్యాయుని పై దాడి చేయడాన్ని తమకు అనుకూలంగా మలుచుకుని.. అటు పాఠశాలలోని సహచర ఉపాధ్యాయులు డీ ఈ ఓ కార్యాలయ అధికారులు విద్యార్థినిని విద్యార్థిని తల్లిదండ్రులను భయపెట్టారు. కీచక టీచర్ పై డీఈవో చర్యలు తీసుకుంటారు. అదే సమయంలో ఉపాధ్యాయుని పై దాడి చేసిన తల్లిదండ్రులపై పోలీస్ కేసు అవుతుందని... ఏడు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని... పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని... రకరకాలుగా విద్యార్థినిని, విద్యార్థిని తల్లిదండ్రులను భయపెట్టారు. భయపడి విద్యార్థిని విద్యార్థిని తల్లిదండ్రులు ఉపాధ్యాయునికి అనుకూలంగా స్టేట్మెంట్లు ఇచ్చారు. దీంతో కాపాడే విధంగా డీఈఓ కార్యాలయ అధికారులు నివేదిక ఇచ్చారు. వివరణ ... ఈ విషయంపై డిఇఓ సుధాకర్ ను ప్రభాత వార్తా వివరణ కోరగా.... ఈ సంఘటన 18వ తేదీ జరిగిన మాట వాస్తవమే. తమకు సమాచారం అందగానే విచారణకు ఆదేశించామన్నారు. డిప్యూటీ డిఇఓ ఆధ్వర్యంలో విచారించామని, ఇందులో సదరు ఉపాధ్యాయుడు పొరపాటున చేయి తగిలిందని ఇందులో ఎలాంటి దురుద్దేశం లేదని నివేదిక ఇచ్చారన్నారు. అయితే అధికారులు ప్రలోభాలతో విచారణ పక్కదారి పట్టించారు అనే విషయంపై తన విచారిస్తానని జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ వివరణ ఇచ్చారు.

## మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆస్తుల వేలం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఈ వేలం వేయనున్నారు. బుట్టా రేణుక ఒక సాధారణ బిసి సామాజిక వర్గానికి చెందిన మహిళగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఒక పక్క వ్యాపారవేత్తగా రాణిస్తూనే మరోపక్క వెనుకబడిన వర్గాల ప్రతినిధిగా గుర్తింపు పొందారు. 2014లో వైసీపీ తరఫున కర్నూలు ఎంపీగా గెలిచిన ఆమె ఆ సమయంలో ఆ పార్టీకి ఉన్న బలమైన బీసీ నేతల్లో ఒకరిగా నిలిచారు. రాజకీయాల్లోకి రాకముందే ఆమె కుటుంబం విద్యాసంస్థలు ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో భారీగా పెట్టుబడును పెట్టినప్పటికీ నేడు ఆ ప్రతిష్టాత్మక ఆస్తులన్నీ వేలానికి రావడం ఆమె ఆర్థిక పతనానికి అర్థం పడుతోంది. కోవిడ్ వళ్ళ వ్యాపారాలు దెబ్బ తిన్నాయని రుణాన్ని రీషెడ్యూల్ చేయాలనీ వారు కోరినప్పటికీ నిబంధనల ప్రకారం చెల్లింపులు జరగకపోవడంతో ఎల్ఐసి ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. అయితే గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక బహిరంగ వేదికపై బుట్టా రేణుక సామాజిక వర్గాన్ని ప్రస్తావిస్తూ ఆమె ఆర్థిక స్థితిగతులపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఆమె ఆర్థికంగా అంతంత మాత్రమే అని ఆమె వద్ద పెద్ద ఆస్తులు లేవని జగన్ మాట్లాడటం అప్పట్లో పెద్ద దుమారాన్ని రేపింది వందల కోట్ల వ్యాపారాలు చేస్తున్నా ఒక ఎంపీ స్థాయి మహిలను అలా తక్కువ చేసి మాట్లాడటంపై అప్పట్లో నెటిజన్లో తీవ్రంగా ట్రోల్ చేశారు. కానీ నేడు సీన్ కట్ చేస్తే ఆమె ఆస్తులన్నీ వేలానికి వచ్చి నిజంగానే ఆర్థికంగా రోడ్డున పడే పరిస్థితి రావడం గమనార్హం . నాడు జగన్ ఏదో ఉద్దేశంతో ఉన్న మాటలు నేడు ఆమె పరిస్థితికి అక్షరాలా సరిపోతున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. రాజకీయంగా జగన్ ఇచ్చిన హామీలను నమ్మి టిడిపిని వీడి తిరిగి వైసిపిలోకి వచ్చిన బుట్టా రేణుకకు ఐదేళ్ల అధికార కాలంలో కనీసం ఎమ్మెల్సీ పదవి కూడా దక్కకపోగా 2024 ఎన్నికల్లో సీటు కూడా నిరాకరించడం గమనార్హం ప్రభుత్వం నుంచి రావాల్సి న బకాయిలు అందకపోవడం లేదా రాజకీయ సహకారం లేకపోవడంతోనే ఈ ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయని ప్రచారం సాగుతోంది. ఒకవేళ ఆమె టిడిపిలోనే కొనసాగి ఉంటే బీసీ కోటాలో కచ్చితంగా మంత్రి అయ్యే వారని జగన్ హామీలు నమ్మి అటు రాజకీయ పదవులు ఇటు వ్యాపార సామ్రాజ్యం రెండిటిని కోల్పోయారని ఆమె అనుచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రుణాల వ్యహారం ఇప్పటికే నేసీఎల్ టి పరిధిలో ఉండగా మార్చి 24 న జరగనున్న వేళా ఆమె భవిష్యత్తును నిర్ణయించనుంది.

## వడ్డెరల సంక్షేమానికి కృషి చేస్తాను



**వెల్దుర్తి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నుంచి వడ్డెర కార్పొరేషన్ ద్వారా నిధులు సాధించి వెల్దుర్తి మండల వడ్డెరల సంక్షేమానికి కృషి చేస్తానని ఏపి వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మెన్ మల్లెల ఈశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని పాతబస్టాండ్‌లో ఆదివారం వడ్డెరసంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు వడ్డెమహేష్,వడ్డెఅశోక్‌ల ఆధ్వర్యంలో వడ్డెరల ఆత్మీయసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఛైర్మెన్‌తో పాటు డైరెక్టర్లు తమ్మిశెట్టిరమాదేవి, జరిపిటి మహాలక్ష్మీలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర, కర్నూలు, నంద్యాల జిల్లాలు,మండల నాయకులతో కలిసి ముందుగా స్వాతంత్ర్యసమరయోధుడు వడ్డెఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని,వడ్డెరలకు ప్రత్యేక ఫించన్, కులవృత్తి ప్రోత్సాహకాలు అందించాలని వారు డిమాండ్ చేశారు. బిసిలైనా తమకోసం తెదేపా ప్రభుత్వం ఎంతో శ్రమిస్తుందన్నారు. అనంతరం వారు హైవేలో ఉన్న అభయ ఆంజనేయస్వామికి ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల వడ్డెరసంఘం నాయకులు తిరుపాల్‌బాబు,నర్సాపురం మాజీ సర్పంచ్ రాముడు, సుధాకర్, రాజు, ఈశ్వరయ్య, మద్దిలేటి,యల్‌బండ యాగంటి,మాజీ ఎంపిటిసి గోపాల్, ఎల్లనాగి, రాము, జరపాటిశివ, తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు ఉపాధిపనులు కల్పించండి

**వెల్దుర్తి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని క్రిష్ణాపురం గ్రామపంచాయతీలోని కొన్ని దళిత కుటుంబాలకు ఉపాధిపనులు కల్పించాలని కలుగోట్ల మాజీ సర్పంచ్ క్రిష్ణాపురంకు చెందిన రెడ్డిపోగు వెంకటరాముడు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ దాదాపు 50 కుటుంబాలకు పైగా దళితులమైన తమకు జాబ్ కార్డులు ఉన్నను పనులు కల్పించాలని మండల ఉపాధి అధికారులకు విన్నవించుకున్న పనులు కల్పించడం లేదన్నారు.ఏడాదిగా తాము పలుమార్లు మొరపెట్టుకున్న పనులు మాత్రం కల్పించ లేదన్నారు. పనులు కల్పించకపోతే వలసబాట తప్పదన్నారు.ఇప్పటికైనా జిల్లా,మండల అధికారులు కల్పించుకొని తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## మీలో మార్పు రాక పోతే చర్యలు తప్పవు



**కోవెలకుంట్ల, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త :** రౌడీషీటర్లుగా ముద్ర పడిన మీలో మార్పు రాక పోతే చర్యలు తప్పవని యస్ఐ మల్లికార్జునరెడ్డి హెచ్చరించారు. అదివారము రాత్రి 7.30 నిమిషాల ప్రాంతములో కోవెలకుంట్ల పోలీసు స్టేషన్ పరిదిలో ఉన్న రౌడాఈ షీటర్లకు యస్ఐ మల్లికార్జునరెడ్డి కౌల్సింగ్ ఇచ్చారు. యస్ఐ మాట్టాడుతూ రౌడీ షీటర్లుగాముద్ర పడిన మీరు జీవితములోసత్ ప్రవర్థనతో మెలిగితే మిమ్ములను రౌడీ షీటరు జాబితాలో నుండి తొలగించడము జరుగుతోందని చెప్పారు.

## ఆలయ నిర్మాణానికి టీడీపీ సీనియర్ నాయకుడు విరాళం



**హొళగుంద, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త;** హొళగుంద మండలంలోని శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయం ముందు రజక కుల దైవం శ్రీశ్రీశ్రీ మడివాల మాచిదేవుని గుడి దాదాపుగా 10 సంవత్సరాలుగా నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, హొళగుంద మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ.గోవింద్‌గౌడ్, యువ నాయకులు ఈ.రాజేంద్రగౌడ్ ఆలయ నిర్మాణానికి రూ.21 వేలను ఆదివారం అందించారు. కురుకుంద నాగరాజు, డ్రైవర్ శేఖన్న, కరెంట్ మల్లి, ఎల్ఐసీ లక్ష్మణ్, నాగేంద్ర, పెద్ద ఈరన్న, రజక యువకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ మండల కన్వీనర్



**దేవనకొండ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త;** మండలంలోని నల్లచెలిమల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ ఆవరణలో ఆదివారం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వడ్డె పెద్దయ్య వివాహం జరిగింది. ఈ వివాహ వేడుకల్లో టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, సొసైటీ చైర్మన్ రాజశేఖం గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఉచ్చీరప్ప, రామారావునాయుడు, మల్లికార్జునగౌడ్‌లు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. సర్పంచులు నాగరాజుగౌడ్, వెలమకూరు భాస్కర్, మహేశ్వరరెడ్డి, నక్క నరసింహుడు, బండగట్టు సుంకన్న, సంజప్ప, బుసల లక్ష్మన్న, లతీఫ్ పాల్గొన్నారు.

## విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో ప్రోత్సహించాలి



**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధిః** విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో ప్రోత్సహించాలని రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రచెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో శని, ఆదివారాల్లో రామకృష్ణ కళాశాల ప్రాంగణంలో జరిగిన అంతర్జాతీయ ఫీడే రెటింగ్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంటు ఘనంగా ముగిసింది. ఈసందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డా.రవికృష్ణ అధ్యక్షతన నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన బహుమతి ప్రధానోత్స వంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా క్రీడాభారతి అధ్యక్ష కార్యదర్శులు శాంతినికేతన్ విద్యాసంస్థల నిమ్మకాయల సుధాకర్, నంద్యాల లయన్ క్లబ్ అధ్యక్షులు సోమేసులు నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్ అతిథులుగా పాల్గొని వివిధ వయసు కేటగిరిల్లో విజేతలకు రూ.3 లక్షల నగదు బహుమతులు, ట్రోఫీలు, పతకాలు ప్రశంసపత్రాలు ప్రధానం చేశారు. ప్రథమస్థానంలో నిలిచిన ఉత్తరప్రదేశ్‌కి చెందిన ఆర్నఫ్ అగర్వాల్‌కు రూ.30 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన తమిళనాడుకు చెందిన రామనాథ్ బాలసుబ్రమణ్యంకు రూ.20 వేలు, తృతీయస్థానంలో నిలిచిన తమిళనాకుడు చెందిన మణిభారతి రూ.15 వేల నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు అందు కున్నారు.డా.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయరేటింగ్‌టోర్నమెంటు నిర్వహించడం ప్రశంసనియ మన్నారు. డా.రవికృష్ణ మాట్లాడుతూ గెలిచిన వారు నిరంతర సాధన ద్వారా భవిష్యత్తులో విజయాలు సాధించాలని ఓటమి చెందిన వారు తమ పొరపాట్లను సరిదిద్దుకొని నిరంతర కృషిచేసి భవిష్యత్తులో విజయాలు సాధించాలన్నారు.జిల్లా చెస్‌సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈటోర్నమెంట్ లో వివిధ రాష్ట్రాలు ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఉన్న వివిధ జిల్లాల నుండి 300మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో కామినేని పల్లె సర్పంచ్ నరసింహారెడ్డి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ అర్బిటర్ చంద్రమౌలి, చీఫ్ అర్బిటర్ ఫణికుమార్, డిప్యూటి చీఫ్ అర్బిటర్ మణికంఠ, జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం



**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః** స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని నగరపాలక సంస్థ మేనేజర్ ఎన్ చిన్నరాముడు అన్నారు. ఆదివారం ఉయ్యలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా వెంకరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో ఉయ్యవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ 1857 తిరుగుబాటు కంటే ముందే బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించిన తొలి వీరుడిగా ఉయ్యలవాడ నరసింహారెడ్డి చరిత్రలో నిలిచారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ జీఎం శ్రీకాంత్, సిబ్బంది జగదీష్, పరుశురాం, సుబ్రమణ్యం, రాజేష్, నవీన్, గోపాల్ పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రారంభం

**దేవనకొండ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రారంభమవుతున్నట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌శర్మ ఆదివారం తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 224 మంది, రెండో సంవత్సరం విద్యార్థులు 187 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాల వద్ద మంచినీరు, వైద్య సదుపాయం, అన్ని ఏర్పాట్లు కల్పించామన్నారు.

## పీఠాధిపతి ఆశీస్సులు పొందిన మాజీ ఎంపీ గంగుల



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీలక్ష్మీనరసింహస్వామిని ఆదివారం నంద్యాల మాజీ ఎంపీ గంగుల ప్రతాప్‌రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు. ఆయన రాకతో ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో కొలువుతీరిన శ్రీప్రహ్లాద వరదస్వామి అమృతవల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఆయనను అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అహోబిల మఠంలో 46వ పిఠాధిపతిని దర్శించుకొని ఆయన ఆశీస్సులు పొందారు.

## సింహావాహనంపై ఊరేగిన శ్రీజ్వాలా నరసిహుడు



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః** వైష్ణవ క్షేత్రమైన అహోబిలంలో అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీవన్ శ్రీరంగనాథయతేంద్ర మహాదేశికన్ సమక్షంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగు తున్నాయి. అందులో భాగంగా రెండవ రోజు అయిన ఆదివారం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అఫీసర్ రామానుజన్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు ఎగువలో ధ్వజారోహన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఉత్సవమూర్తులై శ్రీజ్వాలా నరసింహాస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ మాట్లాడుతూ యావత్ ప్రపంచంలోని భక్తులందరు సుభిక్షంగా ఉండాలని కోరుతూ గరుత్మత్తుని ధ్వజపటాన్ని ఎగురవేయడం జరిగిందన్నారు. ధ్వజపఠంలో గరుత్మతుని ప్రతిష్టచేసి గరుత్మంతుడు ఈపదిరోజుల పాటు స్వామి దర్శనానికి భక్తులకుగానీ, భగవంతునికి గానీ ఎలాంటి హాని జరగకుండా రక్షించేందుకు ధ్వజపటాన్ని ఎగురవేయడం జరిగిందన్నారు. ఉత్సవమూర్తులు జ్వాలా నరసింహాస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు ఆలయ మాడవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించారు. సాయంత్రం బేరితాటను వాయిస్తు ఉత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తు బేరి పూజ నిర్వహించారు. రాత్రి సింహావాహనం పై శ్రీజ్వాల నరసింహాస్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. అలాగే దిగువ అహోబిలంలో ఆదివారం అంకురార్పణలో శ్రీలక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు అర్చక బృందం విశ్వక్సేనుని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. విశ్వక్సేనుని ఊరేగింపుగా ఆలయం నుండి మండపం వద్దకు తీసుకువచ్చారు. అక్కడ అహోబిల మఠం 46వ పిఠాధిపతి సమక్షంలో అంకురార్పణకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**నేడు అహోబిలంలోః** ఎగువ అహోబిలంలో సోమవారం ఉదయం హంస వాహనంపై శ్రీజ్వాలా నరసింహాస్వామి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని దేవస్థానం చీఫ్ అడి మ్నిస్ట్రేటివ్ అఫీసర్ వివిఎల్ఎన్ రామానుజన్ తెలిపారు. మధ్యాహ్నం అభిషేకం, రాత్రి సూర్యప్రభ వాహన సేవ కార్యక్రమాలుంటాయన్నారు. దిగువ అహోబిలంలో ఉత్సవాలకు ధ్వజారోహనం కార్యక్రమం ఉంటుందన్నారు. మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు అభిషేకం, సాయంత్రం బైరి పూజ, రాత్రి సింహావాహన సేవ కార్యక్రమాలుంటాయని ఆయన తెలిపారు.

## అతి కిరాతకంగా మూగజీవులను వధించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**కౌతాళం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలో మూగజీవాలు (లేగ దూడ, ఆవు, ఒక కోడె దూడ)ను వధించిన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ కోరారు. ఈ మేరకు ఆదివారం సీఐను కలిసి ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ మండలకేంద్రమైన కౌతాళంలో మహమ్మద్ అమాజీ,ఎం.ఉరుకుందప్ప అనేవ్యక్తులు తెల్లవారుజామున 3 గంటల సమయంలో మూగ జీవులను వధించారన్నారు. ఇదేమిటని వారిని ప్రశ్నించగా పొంతలేని సమాధానాలు చెబుతున్నా రన్నారు. వెంటనే విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాలని సీఐని కోరారు. విశ్వహిందూ పరిషత్ సభ్యులు అశోక్, శివాజీ పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటర్ పరీక్షలు..

: ఒక్క నిమిషం అలస్యమైనా నో ఎంట్రీ

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియేట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఆర్ఐవో జి లాలెప్ప తెలిపారు. ఈసందర్భంగా ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 48,964 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా సమయానికి ఒక్క నిమిషం అలస్యమైనా విద్యార్థులను అనుమతించబోమని స్పష్టం చేశారు.

## వసతి సముదాయ నిర్మాణానికి భారీ విరాళం



**మహానంది, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః** మహానంది క్షేత్రంలో భక్తుల కోసం నిర్మిస్తున్న వసతి గృహాల నిర్మాణానికి భారీ విరాళం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేవస్థానం నందు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 55 గదుల వసతి సముదాయానికి మొదటి అంతస్తు నిర్మించుటకై ముందుకు వచ్చిన ఎన్ఆర్ మొదటి అంతస్తుకు కోటీ 25 లక్షల రూపాయలు ఇవ్వడానికి ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆదివారం ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరెడ్డికి దాత సరోజి వడ్డమూడి ఎన్ ఆర్ ఐ వీరి తల్లిదండ్రులు కీ.శే. వీర మాచినేని వీర రాఘవయ్య మరియు కీ.శే. శ్రీమతి వి. నాగభూషనమ్మ జ్ఞాపకార్థం ముందుగా రూ.65 లక్షల విలువగల చెక్కును అందజేశారు. అనంతరం దేవస్థానం అర్చకులు దాతకు వేద ఆశీర్వచనం నిర్వహించి శ్రీస్వామివారి శేషవస్త్రాలను అందజేశారు. ఆలయ ఏఈవో మధు, సీనియర్ అసిస్టెంట్ జగదీష్‌రెడ్డి, ఉప ప్రధాన అర్చకులు శంకరయ్య, ముఖ్య అర్చకులు మాణిక్యశర్మ, అర్చకులు మణికంఠ శర్మ పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఉచిత కంటివైద్యశిబిరం విజయవంతం

**వెల్దుర్తి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో ఆదివారం పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహకారంతో కర్నూలు సుశీలనే త్రాలయ,సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ వారిచే ఉచితకంటి వైద్యశిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఇక్కడకు వచ్చిన రోగులకు వైద్యులు ఉచితంగా కంటివైద్యపరీక్షలు చేశారు. ఎక్కువ సంఖ్యలలో ప్రజలు ఈ శిబిరానికి హాజరు కావడంతో ఈ కార్యక్రమం విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా బలరాంగౌడ్ మాట్లాడుతూ రా ష్ట్రప్రభత్వం నిరుపేదలకు మేలు చేసేందుకు ఇలా ఉచిత కంటివైద్యశిబిరం ఏర్పాటుచేసిందన్నారు.దీంతో ఎవరికి అవసరమవుతుందో వారికి డాక్టర్.ఎన్టీఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ ) కార్డు ఉన్న వారికి కంటి ఆపరేషన్ ఉచితంగా చేయబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కంటివైద్యనిపుణులు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పిన మోటార్ సైకిల్ ఒకరికి తీవ్రగాయాలు

**రుద్రవరం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః** మోటార్ అదుపు తప్పి కిందపడడంతో ఓ వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని చందలూరు గ్రామానికి చెందిన కిరణ్ అనే వ్యక్తి ఆదివారం మోటార్ సైకిల్‌పై గ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో మోటార్ సైకిల్ అదుపు తప్పి కిందపడడంతో మోటార్‌సైకిల్‌పై అతనికి తీవ్రగాయాలు అయ్యాయన్నారు. దీంతో అతున్ని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం రుద్రవరం 108 వాహనం ద్వారా నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## యన్‌పి కార్యాలయంలో ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలు

**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా యస్‌పి సునీల్‌షేరాన్ అద్వర్యంలో యస్‌పి బంగ్లా అవరణంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బ్రిటీష్ వారికి చుక్కలు చూపించిన విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు అందులో బాగంగ యస్‌పి కార్యాలయంలో ఎఆరన డియస్‌పి శ్రీనివాస రావు, స్పెషల్ బ్రాంచీ డియస్‌పి శ్రీనివాసరెడ్డి అద్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.

## ప్రభుత్వాలు మారినా.. తమ కాలనీ పరిస్థితులు మాత్రం మారలేదు..!



**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధిః** ప్రభుత్వాలు మారినా తమ కాలనీ పరిస్థితులు మాత్రం మారలేదని వైయస్ఆర్ నగర్‌లోని టైలర్స్ కాలనీ వాసులు వాపోతున్నారు. టైలర్స్ కాలనీలోని ప్రజలు ప్రాథమిక సౌకర్యాలు కొరతతో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో సరైన రోడ్లు లేకపోవడం డ్రైనేజీ వ్యవస్థ లేకపోడం, వీధి దీపాలు లేకపోవడం, మంచినీటి సౌకర్యం అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు ఎన్నోసంవత్సరాలు కొనసాగుతున్నాయని చెబుతున్నారు. ప్రత్యేకంగా వర్షాకాలంలో పరిస్థితి మరింతదారుణంగా మారుతుందని వర్షపునీరు ఇళ్ళలోకి చేరి పిల్లలు, వృద్దులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల చెత్త నీరు నిల్వ ఉండి దుర్వాసనతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి తమ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ వీధి దీపాలు తాగునీటి సౌకర్యం కల్పించి తమను ఆదుకోవాలని టైలర్స్ కాలనీ ప్రజలు వాపోతున్నారు.

## ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో విఫలం



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః** కూటమి ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయిందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యు) జిల్లా ఉపాధ్యక్షులు రమణకుమార్ పేర్కొన్నారు. ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో 27న విజయవాడ ధర్నాచౌక్‌లో జరగు ధర్నాను విజయవంతం చేయాలని ఆదివారం రాయలసీమ విశ్వవిద్యాలయం ఎదుట గోడపత్రికను అవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా రమణకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కేవలం రూ.1200 కోట్లు ఫీజు బకాయిలను విడుదల చేసి మిగతా బకాయిలను గాలికోదిలేయడం సరికాదన్నారు. ఈనెల 27న ధర్నా చౌక్ దగ్గర జరుగు మహాధర్నాను విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు యూనివర్సిటీ నాయకులు అమర్, రవి, సుధాకర్, మధు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించండి

**: ఏపీటీఎఫ్ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యేకు వినతిపత్రం**



**ఆత్మకూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తా :** రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్రఅకడమిక్ కమిటీ సభ్యులు కె. సాంబశివుడు, నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కమతం శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, జిల్లా సహాధ్యక్షులు ఎం.ఎస్. ఉమర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం శ్రీశైల నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డిని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా నాయకులు కలిసి ఉపాధ్యాయ మరియు విద్యా రంగ సమస్యలపై చర్చించి పలుఉపాధ్యాయ సమస్యలపై వినతిపత్రం అందించారు అనంతరం ఏపీటీఎఫ్ అసోసియేషన్ ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ 2023 జూలై నుండి 12వ పిఆర్సీ అమలు కావాల్సి ఉండగా రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీని కనీసం వేతన సవరణ సంఘాన్ని కూడా ఏర్పాటు చేయకపోవడం ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లను తీవ్ర నిరాశకు గురిచేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. 2024 జులై నుండి ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చెల్లించాల్సి ఉన్న నాలుగు డీఏలను తక్షణమే ప్రకటించి చెల్లించాలని వినతి పత్రంలో డిమాండ్ చేశారు. అలాగే గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న డి.ఏ బకాయిలు, 11వ పిఆర్సీ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే దశల వారీగా చెల్లించాలని కోరారు ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ లను వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని చిత్త శుద్ధితో అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు 57 ప్రకారం 2004 సెప్టెంబర్ ఒకటవ తేదీకి ముందు నోటిఫికేషన్ ద్వారా నియామకమైన వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి విద్యాశాఖలో ఉన్న అసంబద్ధతను తొలగించి 72, 73, 74 జీవోలను అమలు చేయాలని, ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలను రద్దుచేసి పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేయాలని చెప్పారు. పంచాయతి రాజ్ యాజమాన్యంలో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను తక్షణమే చేపట్టాలని అలాగే పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా సమాంతరంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎంటిఎస్ ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయసు 60 నుండి 62 సంవత్సరములకు పెంచి వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు జీపిఎఫ్ ను అమలు చేయాలని తెలియజేశారు సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నుండి మినహాయింపు ఇవ్వాలని అలాగే కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ (ఎంటిఎస్) వర్తింపచేయాలని, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు ఉద్యోగ పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని ఎమ్మెల్యే దృష్టికి ఈ సమస్యలన్నీ విన్న ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్ రెడ్డి ఉపాధ్యాయ సమస్యలపై విద్యారంగా అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఉపాధ్యాయ అసోసియేషన్ నాయకులకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్. అబ్దుల్ వహీద్, జక్కం దాసు, సీనియర్ నాయకులు కమతం విధు భూషణ్, జిల్లా కౌన్సిలర్ నగిరి వెంకటేశ్వర్లు, ఆత్మకూరు మండల శాఖ గౌరవాధ్యక్షులు టి.కె. సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి మండల శాఖ గౌరవాధ్యక్షులు ఎం. రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి పాణ్యం రవికుమార్, పాల్గొన్నారు.

## రేనాటి వీరుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి కలెక్టరేట్‌లో ఘనంగా వర్ధంతి వేడుకలు



**కర్నూలు, జనవరి 22, ప్రభాతవార్త :** 1857 సిపాయిల తిరుగుబాటుకు ముందే బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాహసోపేతంగా తిరుగుబాటు చేసిన తొలి వీరుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి అని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ పేర్కొన్నారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి వర్ధంతి సందర్భంగా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, సెట్కూరు సీఈఓ డా. వేణుగోపాల్, జిల్లా టూరిజం అధికారి లక్ష్మీనారాయణ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, 1846లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా తిరుగుబాటు చేసి స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించిన మహావీరుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి అని పేర్కొన్నారు. ఆయన త్యాగం, దేశభక్తి, ఆత్మగౌరవ పోరాటం భారత స్వాతంత్ర్య చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓర్వకల్లులోని కొత్త విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టడం ద్వారా ఆయన వారసత్వాన్ని గౌరవించిందని వివరించారు. సెట్కూరు సీఈఓ డా. వేణుగోపాల్ మాట్లాడుతూ, స్వాతంత్రం అనేది అనేక మంది మహనీయుల త్యాగాల ఫలితమని, ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. సమాజ సేవ, దేశాభివృద్ధి పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా టూరిజం అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి ధైర్యసాహసాలు, నిస్వార్థ త్యాగం నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. చరిత్రను తెలుసుకుని మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం మరియు సెట్కూరు సిబ్బంది పాల్గొన్నారు.

## లాయర్‌పై దాడి హేయమైన చర్య :మానవ హక్కుల వేదిక



**కోసిగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** లాయర్ పవన్‌పై జరిగిన దాడి సమాజం తలదించుకునే హేయమైన చర్య అని దీనికి బాధ్యుడైన సిఐ విక్రమసింహను విధుల నుండి తొలగించాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు యుజి.శ్రీనివాసులు, హెచ్ఆర్ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు కోడి ఉరుకుందప్ప, రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రబాబులు డిమాండ్ చేసారు.. కేంద్రచట్ట సవరణలు చేసి పోలీసులకు అనేక అధికారాలను కట్టబెట్టిన నేపథ్యంలోరాష్ట్ర ప్రభుత్వాలు పోలీసు స్టేషన్‌లలో సీసీ ఫుటేజ్‌లను ఏర్పాటు చేయక పోవడం వల్లనే ఈలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయనా న్నారు.ముందు ముందు కూడా ఇటువంటి సంఘటనలు మరిన్ని జరిగే ప్రమాదం ఉందని దీనిని మానవ హక్కుల వేదికగా తీవ్రమైన విషయంగా పరిగణిస్తున్నామన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి న్యాయవాది పవన్ చేసిన ఆరోపణల విషయమై సిఐ విక్రమసింహను వెంటనే విధుల నుండి తొలగించి స్వతంత్ర సంస్థతో సమగ్రమైన విచారణకు ఆదేశించాలన్నారు.. న్యాయవాది పవన్ ఆరోపణలు నిజమని తేలితే సిఐపై క్రిమినల్ కేసును నమోదు చేసి చట్టప్రకారం చర్యలతు తీసుకోవాలని డిమాండ్ చేసారు..అలాగే రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్‌లలో సీసీ టీవి ఫుటేజ్‌లను ఏర్పాటు చేసి వాటిని కంట్రోల్ రూం నుండి స్వతంత్ర వ్యవస్థలతో నియంత్రికపోతే, సామాన్య ప్రజల పట్ల పోలీసుల అక్రమ నిర్బంధనం, లాకప్ మరణాలు చివరికి న్యాయవాదుల పట్ల, న్యాయస్థానాల విచారణ ప్రక్రియలో జోక్యం చేసుకోవడం లాంటి చట్ట విరుద్ధమైన అరాచకాలు పెరిగిపోకుండా చూడాలని డిమాండ్ చేసారు..

## టీడీపీ నాయకుని సతీమణి మృతి



**చాగలమర్రి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణానికి చెందిన టీడీపీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాష ప్రధాన అనుచరుడు వడియాల మాబు సతీమణి షేక్ సిలార్ బీ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎంఎస్ అన్సర్‌బాష, జట్టి నాగరాజు, హనీఫ్ అక్కడికి చేరుకొని సిలార్‌బి మృత దేహానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. మాబు కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు.సంతాపం తెలిపినవారిలో మద్దూరు మాబులాల్, నాగూర్, గఫార్, ఇంతియాజ్. రాజేష్, ప్రకాష్, బాలయ్య, విజయ్, ఎంమ్మార్పీఎస్ వేణుగోపాల్ ఉన్నారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు



**చాగలమర్రి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన అనాథ అయిన దాసరి లీలావతి మృతిచెందడంతో అంత్యక్రియలు చేసేందుకు బంధువులు ఏవరులేకపోవడంతో టీడీపీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాష అదేశాల మేరకు పంచాయితీ సిబ్బంది ట్రాక్టర్‌లో తరలించి ఆమెకు అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.

## అయ్యా, మా కుమారుడికి ఉద్యోగం, అయ్యా పించను

**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర మంత్రి హోదాలో ఎంత బిజి బిజీగా ఉన్న ఒక్క రోజు సమయంలో లబిస్తే చాలు నియోజక వర్గంలో వాలి పోయి ప్రజాదర్బారులో నీలము అవ్వడము వారి సమస్యలు న్యాయబద్దంగాఉంటే చాలు వెంటనే పోన్‌లో పరిస్కాము చూపుతూ ప్రజలసేవలు తరిస్తున్నారు. అయన ఎవరో కాదు రాష్ట్ర రోడ్డుభవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి శుక్రవారము సాయంత్రము వరకు అసెంబ్లీ సమవేశాల్లో వాడి వేడిగా ఉన్నారు. శనివారము ఉదయానికే నియోజక వర్గంలో వాలి పోయారు శనివారము నియోజక వర్గంలోని కోవెలకుంట్లబిజి షెడ్యూల్ గడిపి అనంతరము అక్కడి నుండి కొలిమిగుండ్ల, అనంతరము బనగానపల్లెలో శనగల కేంద్రాలు ప్రారంభము ఇలా ఎన్ని పనులు ఉన్నారు. కుటుంబాన్ని పక్కన పెట్టి అరగంట సమయంలో దొరికితే చాలు ప్రజాదర్బారు నిర్వహిస్తున్నారు. అదివారము సెలవు అయిన కూడా నంద్యాల పార్టికార్యాలయంలో సమావేషము అనంతరము సాయంత్రము వెంటనే నియోజకకేంద్రలో ప్రజాదర్బారు నిర్వహించారు. శని,అదివారము ఉన్న సమయం కేవలము అరగంట మాత్రమే సమయందొరకడముతో ప్రజలు మాత్రము జిల్లా నలుమూల నుండి వందల సంఖ్యంలో క్యూలైనులో రావడము పిల్లల్కు ఉద్యోగాలు, పించనులు తదితర సమస్యలతో రావడము వారి వారి సమస్యను బట్టి పోన్‌లో కాదంటే లెటరుఇవ్వడము చేసి ప్రజా సేవలు నిమగ్నము అయ్యారు.

## వైభవంగా శ్రీ గంగా భవాని దేవి రథోత్సవ వేడుకలు



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మండల పరిధిలో చిన్నతుంబలం పంచాయతీ మజార గ్రామమైన బాపురం లో వెలిసిన శ్రీ గంగా భవాని దేవి కొలిచే వారికి కొంగు బంగారంగా ఆంధ్ర , కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల్లో పేరు ప్రఖ్యాతలుగాంచారు ఆదివారం అమ్మవారి రథోత్సవ వేడుకలు సందర్భంగా భక్తులు ఉదయం నుండి వివిధ రకాల పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు వేడుకలు సందర్భంగా టిడిపి, వైసిపి ముఖ్య నాయకులు అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు సాయంత్రం ఆలయ పీఠాధిపతి బసలింగమ్మ అవ్వ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో ఊరేగింపుగా తీసుకొచ్చి రథోత్సవం పై ఉంచి వేద పండితులు ప్రత్యేక పూజలు చేన వైభవంగా భక్తులు జరుపుకుంటున్నారు ప్రతి సంవత్సరం మాదిరిగాఈ సంవత్సరం కూడా రథోత్సవ వేడుకలు వైభవంగా జరుపుకున్నారు అమ్మవారిని చూడడానికి కర్ణాటక నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు వివిధ రాజకీయ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు రథోత్సవ వేడుకలు సందర్భంగా భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోసిగి సిఐ మంజునాథ్ పెద్దకడబూరు ఎస్సై నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్న తుంబలం, బాపురం గ్రామంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో అనంతపురం ఎంపీ



**మంత్రాలయం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త;** మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి వారిని ఆదివారం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి తనయుడు ఎన్.రాకేష్‌రెడ్డి మంత్రాలయంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శ్రీ రాఘవేంద్రస్వామి వారి చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా అనంతపురం ఎంపీ మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి వారి మఠం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. కోసిగి మండలాధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, కౌతాళం మండలాధ్యక్షులు సురేష్‌నాయుడు, సతీష్‌నాయుడు, పెద్దకడబూరు మండల అధ్యక్షుడు మల్లికార్జున, చావిడి వెంకటేష్, అరివిలి వీరేష్, కుంబలూరు చిన్న, వరదరాజులు, డీసీసీ తిమ్మప్ప, మాలపల్లి లక్ష్మన్న, చెట్నిహల్లి నాగేష్, చం ద్ర, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## ఎస్ పి జి పాలెం సిఎస్ఐ చర్చికి స్టీల్ ప్లేట్లు పంపిణీ



**ఆత్మకూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో ఆదివారం ఎస్పిజి పాలెం, సీఎస్ఐ చర్చి ఫాదర్ రెవరెండ్ మధుబాబుకు సంఘ పెద్దల ఆధ్వర్యంలో రవి మొబైల్ ప్రోపరేటర్ కొప్పారపు రవి ప్రసాద్ 101 స్టీల్ ప్లేట్లను, ఖుషి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా ఏజెన్సీ నిర్వాహకురాలు షేక్.రుక్సానా 10 స్టీల్ ప్లేట్లను అందజేశారు. చర్చికి ప్లేట్లు పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కొప్పారపు రవి ప్రసాద్ కు, రుక్సానకు సంఘ పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారిని శాలువాలతో సన్మానించారు. రవి మొబైల్ ప్రోప్రైటర్ కొప్పారపు రవి ప్రసాద్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఐక్యమత్యంతో కలిసిమెలిసి ఉండాలని కొనియాడారు ప్రార్థన మందిరాలకు సేవా కార్యక్రమాలుఅందించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు షేక్ రుక్సానా మాట్లాడుతూ బైబిల్ చదవడం నాకు ఎంతో ఇష్టమని వివరించారు కష్టపడి చదివి పేదరికంలో ఉన్న కుటుంబాలకు బీమా సౌకర్యంతో భరోసా కల్పించే విధంగా తమ సేవలు అందిస్తానని తెలియజేశారు అన్ని కులమతాలతో అతీతంగా ఉంటూ ఐకమత్యంగా కలిసిమెలిసి ఉన్నప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని చెప్పారు ఎస్పికి పాలెం సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసుకోవడం ఆ దేవుడు ఇచ్చిన వరమణి చెప్పారు సేవా కార్యక్రమాలలో ఎల్లవేళలా తమ సేవలు అందిస్తామని తెలియజేశారు.

## ఆత్మకూరు ఇంచార్జి కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా ..



**ఆత్మకూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తా :** ఆత్మకూరు మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఔకు. ఓబులేష్ ను 16వ వార్డు కౌన్సిలర్ కురుపాటి విజయ్ చౌదరి,2వ వార్డ్ కౌన్సిలర్ మారుబోతుల విజయ్ కుమార్ , 9వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్, 7వ వార్డు కౌన్సిలర్ మబ్బుల్ భాషలు ఇంచార్జి కమిషనర్ కు పూల పుష్పం శాలువలతో ఘనంగా సన్మానించారువార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కీలకంగా మున్సిపల్ కమిషనర్ సేవలు ఎంతో అభినందనీయంగా ఉంటాయని కొనియాడారు వార్డులలో ప్రజలకు నెలకొన్న సమస్యలపై పరిష్కార మార్గం చూపడంలో కీలక పాత్ర మున్సిపల్ కమిషనర్ దే అని అన్నారు ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని వార్డు కౌన్సిలర్లకు అన్ని విధాలుగా సహకరిస్తున్న కమిషనర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వంద రోజుల ప్రణాళికపై ఊసెత్తని క్లస్టర్ సమావేశాలు..

**కోసిగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ప్రతి నెల మూడో శనివారం అన్ని మండలాల్లో క్లస్టర్ సమావేశాలు నిర్వహిస్తారు..ఈ సమావేశాలలో ప్రభుత్వం విద్యాశాఖ ద్వారాఅమలు చేసిన వంద రోజుల ప్రణాళికపై ఏ క్లస్టర్‌లో చర్చ జరగలేదని తెలుస్తోంది.. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులకు సంబందించి ఉత్తీర్ణత శాతం పెంచే దిశగా ఏర్పాటు చేసిన వందరోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాల్సిన ఉపాధ్యాయులుఆ విషయమే మరిచిపోతునా న్నరు.. ఈ సందర్భంగా శనివారం జరిగిన ఆరు క్లస్టర్ల సమావేశంలో హాజరైన పలు పాఠశాలల ఉపాధ్యాయులు పలకరింపులు, ముచ్చట్లకే కాలం వెలుబుచ్చినట్లు సమాచారం.. కాగా పదో తరగతి విద్యార్థులకు సంబందించి వంద రోజుల ప్రణాళిను ఎలా అమలు చేయాలి సబ్జెక్టుల ఉపాధ్యాయులు ఎలా పర్యవేక్షిస్తున్నారనే విషయంపై ఎక్కడ కూడా కొద్దిపాటి చర్చ కూడా జరగలేదని తెలుస్తోంది..ఇప్పటికే వందరోజులకు సంబందించి 75 రోజులు పూర్తి కాగా మిగిలిన 25 రోజులు విద్యార్థులపై ఎలాంటి శ్రద్ద తీసుకోవాలనే విషయాన్ని ఉపాధ్యాయులు, హెచ్ఎంలు చెప్పుకోలేక పోతున్నారని, ఈ విద్యార్థుల పట్ల అధికారుల సైతం పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.. ఇక మండలంలోని కందుకూరు క్లస్టర్ సమావేశంలో జరిగిన సమావేశంలోనైతే విహార యాత్రకు వచ్చినట్లుగా వ్యవహరించారని గ్రామస్తులు పేర్కొంటున్నారు..గ్రూప్ ఫోటోలు దిగుతూ వీడ్కోలు చెప్పుతూ కాలం గడిపినట్లు తెలుస్తోంది..క్లస్టర్ సమావేశంలో ఈలాంటి ఫోటోలు అవసరమా..ఇక పోతే మూడో శనివారం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు ఒక ప్రణాళిక బద్దంగా కార్యక్రమం జరగాల్సి ఉండగా అది కూడా సక్రమంగా జరగలేదని తెలుస్తోంది.. ప్రతి క్లస్టర్‌లో ఇద్దరు చొప్పున 12 మంది ఆర్పీలు, ఆరుగురు పరిశీలకులుగా కీలక పాత్ర పోషించాల్సి ఉంది.. కానీ వారి పర్యవేక్షణ కూడా కరువైందని చెప్పవచ్చు..గైర్హాజర్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, టిఎల్ఎం ఆవశ్యకత గురించి ఈ క్లస్టర్ సమావేశంలో చర్చించాల్సిన విషయాలు,, విద్యా సంవత్సరమంతా చక్కని అవగాహన కల్పించటానికి క్లస్టర్ సమావేశాలు చక్కగా దోహదపడాల్సింది.. కానీ కోసిగి మండలంలో మాత్రం అది కాస్తా దారి తప్పినట్లు తెలుస్తోంది..మండలంలో ఇన్నిసార్లు జరిగిన క్లస్టర్ సమావేశాలకు కనీసం మీడియా వారికి కూడా సమాచారం అందించక పోవడం విశేషం..

## చెవి-ముక్కు-గొంతు పీజీల శిక్షణ ప్రారంభం



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** కర్నూలు మెడికల్ కాలేజ్లోని నైపుణ్య ప్రయోగశాలలో చెవి-ముక్కు-గొంతు విభాగం ఆధ్వర్యంలో పీజీ వైద్యుల కోసం నిర్వహించిన ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని అదనపు వైద్య విద్యా సంచాలకురాలు, కళాశాల ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ ఆదివారం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ చెవి-ముక్కు-గొంతు వైద్యుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డా. నరసమ్మ మాట్లాడుతూ, వైద్య విద్యలో నైపుణ్యాలను ఎప్పటికప్పుడు నవీకరించుకుంటూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించాలని పీజీ వైద్యులను కోరారు. మానవ శరీరంలో చెవి, ముక్కు, గొంతు కీలక భాగాలని పేర్కొంటూ, రాబోయే రోజుల్లో ఈ విభాగానికి మరింత ప్రాధాన్యం పెరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి సుమారు యాభై అయిదు మంది పీజీ వైద్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అతిథి అధ్యాపకులుగా డా. జి.ఎస్.ఎన్. మూర్తి, డా. దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ చెవి-ముక్కు-గొంతు వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. బి. జయప్రకాశ్ రెడ్డి, కర్నూలు జిల్లా అధ్యక్షుడు డా. మహేంద్ర కుమార్ హాజరయ్యారు. అదేవిధంగా చెవి-ముక్కు-గొంతు విభాగాధిపతి డా. హరికృష్ణ, డా. శివప్రసాద్ రెడ్డి, డా. మనీరుద్దీన్ అహమ్మద్, డా. బానుమర్తి, డా. సివి రావు సహా పలువురు సీనియర్ వైద్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉయ్యలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలు



**చాగలమర్రి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఉయ్యలవాడ నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలను 4వ ఎంపీటీసీ జట్టి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం న్యూబిల్డింగ్‌లోని కాలనీ వద్ద ఉయ్యలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యపోరాటంలో బ్రిటీష్ వారితో మొట్టమొదటిగా పోరాడిన వ్యక్తి నరసింహారెడ్డి అన్నారు. ఆయన ప్రజల కోసం చేసిన సేవలను కొనియాడారు. మండల ప్రధాన కార్యదర్శి హానిఫ్, టీడీపీ నాయకులు జట్టి ప్రసాద్, సుధాకర్, కుమార్, సాయి, రాజేష్, కుమ్మటి నాగిరెడ్డి, తిరుపాల్, రాంశెట్టి, శంకరయ్య, మనోజ్, వంశీ రాజ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మగ మృతదేహం లభ్యం



**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** కర్నూలు నగర పరిధిలోని టిడ్కో బిల్డింగ్స్ సమీపంలో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కలకలం రేపింది. మృతుడు సుమారు 45 నుండి 50 సంవత్సరాల వయస్సు కలిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. మృతదేహం వద్ద లభ్యమైన వివరాల ప్రకారం, ఆ వ్యక్తి కాకి కలర్ డ్రాయర్, నీలం రంగు జుబ్బా, నీలం రంగులో అడ్డ గీతలు ఉన్న లుంగీ ధరించి ఉన్నాడు. కుడి చేతికి కడియం కూడా ఉన్నట్లు గుర్తించారు. మృతుడి వివరాలు తెలియరాకపోవడంతో, అతని బంధువులు లేదా పరిచయస్తులు ఎవరైనా ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. మృతుని సమాచారం ఎవరికైనా తెలిసిన వారు ఉలిందకొండ ఎస్సై, కర్నూల్ రూరల్ సర్కిల్ సీఐ లను సంప్రదించమని పోలీసులు తెలిపారు.

## తొలగించిన టెక్నీషియన్లను మళ్లీ ఉద్యోగాలు కల్పించాలి



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో యుపీహెచ్సీ ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తు తొలగింపుకు గురైన ల్యాబ్టెక్నీషియన్లు, ఫార్మాసిస లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, నర్సులకు తిరిగి ఉద్యోగాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదివారం తెలిపారు. యుపీహెచ్సీలో ప నిచేస్తు వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగాలు కోల్పోయిన అంశంపై ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఇటీవల అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు గాను ఎమ్మెల్యే స్వగృహంలో సిబ్బంది అనిల్ కుమార్, రాజు, చరణ్, విజయమ్మ, రాధిక, ప్రేమ, రేవతి, అనంతు ఎమ్మెల్యే బీవీని కలిసి ముందుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో సేవలు అందించి తొలగింపుకు గురైన ఉద్యోగులు తరుపున ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటం అభినందనీయమన్నారు. మా సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి మాకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ వైద్యశాఖ మంత్రితో చర్చించి న్యాయం జరిగేలా చూస్తానన్నారు. **సూక్ష్మ కళాకారుడు శివకేశను సన్మానించిన ఎమ్మెల్యే బీవీ :** అతి సూక్ష్మ నాటికల్ నాట్ బోర్డును తయారు చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకున్న సూక్ష్మ కళాకారుడు శివకేశను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి సన్మానించారు. ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే బీవిని కలిసిన సూక్ష్మ కళాకారుడు శివకేశను ఎమ్మెల్యే శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ పట్టణంలోని శివన్న నగర్ చేనేత కుటుంబానికి చెందిన మాచాని గంగాధర్, లలిత కుమారుడు శివకేశవ గిన్నిస్ వరల్డ్ రికార్డులో పేరు దక్కించుకోవటం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులకే కాక ఎమ్మిగనూరుకు మంచి పేరు తెచ్చిన శివకేశవకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఎంబీ మహేష్ రామకృష్ణ నాయుడు, రాజు, పాల్గొన్నారు.

## యాగంటి దేవస్థానమునకు పదివేలు విరాళం



**బనగానపల్లె, ఫిబ్రవరి 22, ప్రభాత వార్త :** మండలంలోని పాతపాడు గ్రామానికి చెందిన ఒంటెద్దు వెంకటరామిరెడ్డి ఆయన సతీమణి చంద్రకళావతి దంపతులు యాగంటి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానమునకు రూ.10116 లు విరాళం ఆలయ ఈఓ పాండురంగా రెడ్డి మరియు చైర్మన్ బండి మోళీశ్వర రెడ్డి లకు అందజేయడం జరిగినది. దాతలకు ఆలయ ఆలయ మర్యాదలతో అర్చకులు మహేష్ శర్మ సత్యనారాయణ శర్మ దేవేంద్ర శర్మ ప్రవీణ్ శర్మ లు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది ప్రసాద్ రమేష్ బాబు పాల్గొన్నారు.

## వైభవంగా చెంచులక్ష్మి ఓబులేసు స్వామి కళ్యాణం



**ఆస్పరి,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తొగలగల్లు గ్రామంలో స్వయంభువుగా వెలిసిన భూనీల చెంచులక్ష్మి సమేత ఓబులేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాన్ని గ్రామ ప్రజల సమక్షంలో వైభవంగా నిర్వహించారు.ఆదివారం అర్చకులు లక్ష్మీనారాయణస్వామి, సత్యనారాయణస్వామి, నరసింహయ్య, చెన్నకేశవస్వామి, రాజ్‌గోపాల్, రఘుస్వామిలు ఉదయం ఆలయంలో స్వామివారి గంగపూజ, ఆకుల పూజ అబిషేకాలు. మహా మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి 1.30 వరకు సరిగు వృషభ లగ్న శుభ పురస్కారం నందు స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగ నిర్వహించారు. చెంచులక్ష్మి, ఓబులేషు స్వామి కళ్యాణోత్సవానికి చుట్టుప్రక్కల గ్రామల నుండి తంగరడోన, యాటకల్లు, దొడగొండ నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణం తిలకించారు. సాయంత్రం ఏడు గంటల నుండి ప్రభావలి నిలబెట్టుట రాత్రి నందికోలు సేవ, పల్లకి సేవ, భజన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ అంజినయ్య,గ్రామ పెద్దలు వీరన్న ఆచారి,లక్ష్మన్న, అహోబిలం, నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కృష్ణ, సుదర్శన్, జగన్నాథ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## శ్రీవాసవి ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**నంద్యాల హస్పటల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీవాసవి ఇంటర్నేషనల్ క్లబ్ ప్రతి నెల సేవా కార్యక్రమాలలో భాగంగా వైయస్సార్ నగర్‌లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అవాసియా విద్యాలయ హస్టల్‌నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు ఏ.రంజిత్ కుమార్ మాట్లాడుతు తమ క్లబ్ ద్వారా చిన్నారులకు భోజన వసతి కల్పించడం ఆనందంగా ఉందని చిన్నారులు బాగా చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని కోరుకున్నట్లుగా ఆయన తెలిపారు. క్లబ్ సెక్రటరి జి.శ్రీధర్‌బాబు, యాడికి రామకృష్ణ, నూకల సురేంద్ర, పలుకూరి శివకుమార్, క్లబ్ సభ్యులు నందన, హాస్టల్ నిర్వహకులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్ పరీక్షలకు సర్వం సిద్ధం



**నందికొట్కూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఈ నెల 23 నుండి ప్రారంబమయ్యే ఇంటర్మీడియెట్‌పరీక్షలకు సర్వంసిద్ధం చేసినట్లు పరీక్షలచీఫ్ సూపరింటెండెంట్ సురేష్‌బాబు తెలిపారు. నందికొట్కూరులో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 541, నంది జూనియర్ కళాశాలలో 182, విజ్ఞాన్ కళాశాలలో 394 మొత్తం 1,117 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 వరకు ఉంటాయని,8.30 లోగా పరీక్ష కేంద్రం చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఏర్పాటు చేశామని,సిసి కెమరాలు, 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఆయన తెలిపారు.

## ఘనంగా పూర్వపు విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**- గురువల సేవలే మా విజయాలకు పునాది మాజీ ఎమ్మెల్యే**



**ఆలూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. కలిసి చదువుకున్న స్నేహితులు ఎక్కడెక్కడే వివిధ వ్యాపారాలలో, ఉద్యోగాలలో, రాజకీయాలలో స్థిర పడిన మిత్ర బృందం ఆదివారం ఒకే వేదికపై కలువడంతో వారు ఎంతో ఆత్మీయంగ ఆలింగనం చేసుకొని ఒకరి విషయాలు ఒకరు అడిగి తెలుసుకొని ఆనందోత్సవాలలో మునిగి పోయారు. ఈ కార్యక్రమాన్ని రిటైర్డ్ ఎంఈఓ నాగేంద్రప్ప, బంగారు పటేల్ యాదవ్, అన్వేష్ నాయుడు, ధనుంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వేలూరు వెంగన్న కవి మాట్లాడుతు పూర్వ విద్యార్థులు తమ మూలాలను మరవకుండా తిరిగి పాఠశాలకు చేరుకోవడం గొప్ప విషయమన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రత్యేక అతిథిగా హజరైన సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతు గ్రామీణ పాఠశాలల నుంచే భవిషత్ నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు రూపుదిద్దుకుంటారని ఆయన తెలిపారు. ఈ రోజు రాజకీయంగా, ఉద్యోగ పరంగా వివిధ స్థాయిలో ఉన్నామంటే ఆరోజుల్లో మా గురువులు అంధించిన విద్యే కారణమని ఆ గురువులకు, ఈ పాఠశాలకు మేము ఎప్పటికి ఋణపడి ఉంటామన్నారు. మొలగవల్లి గ్రామం మరియు పాఠశాల అభివృద్దికి తమ వంతు సహకరం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.. గ్రామ సర్పంచ్ మోహన్‌రాజు మాట్లాడుతు పాఠశాల రూపు రేఖలు మార్చే దిశగా పూర్వ విద్యార్థులు ముందుకు రావడం అభినంధనీయమన్నారు. అనంతరం అందరు గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కారించారు. లాయర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఓంకారు, డాక్టర్ ఈరన్న, వైస్ ఎంపిపి శ్రీరాము, వైసిపి మహిళా రాష్ట్ర నాయకురాలు శశికళ, కృష్ణమోహన్, రాంనాథ్‌యాదవ్, లైబ్రేరీ భాస్కర్, భూపేష్, సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు,చంద్రకాంత్‌రెడ్డి,అశోక్‌యాదవ్,ఆర్.ఎం.పి.డాక్టర్ సుధకర్ పాల్గొన్నారు.

## జోడు రథోత్సవానికి వెళ్లే భక్తులకు అన్నదానం ఏర్పాటు

**హొళగుంద, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త;** హాలహర్వి మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన గాదిలింగేశ్వరస్వామి, సిద్దేశ్వరస్వామిల జోడు రథోత్సవానికి వెళ్తున్న భక్తులకు ఆదివారం మండల పరిధిలోని కోగిలతోట రోడ్డులో ఉన్న వర బసవేశ్వరస్వామి ఆలయం వద్ద హొళగుంద భక్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆంధ్ర నుంచే గాక కర్ణాటక రాష్ట్రం నుంచి జోడు రథోత్సవానికి వెళ్లే భక్తులకు ఇక్కడ అన్నదానం చేపట్టారు. ప్రతియేటా లాగానే ఈ ఏడాది కూడా భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.

**- దేవరగట్టులో మాల మల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు**



మండల పరిధిలోని ప్రసిద్ధగాంచిన దేవరగట్టు మాళ మల్లేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గిరిస్వామి, మనోహర్‌స్వామి, మాల మల్లేశ్వరస్వామి వారికి అభిషేకం, బిల్వార్చన, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమ అర్చన, ఆకు పూజలు నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# యువతకు కోరికలు పెరగడంతోనే వివాహాలు ఆలస్యం

**: మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు సిటీ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

నేటి యువతలో ఆశలు, ఆశయాలు వంటి కోరికలు పెరగటం వల్లనే యువతీ యువకులకు పెళ్లిళ్లు ఆలస్యం అవుతున్నాయని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. టీజీ వెంకటేష్ 54వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, ఆవోపా ఆధ్వర్యంలో మోర్య ఇన్ పరిణయ ఫంక్షన్ హాల్ నందు ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు టీజీ భరత్ దంపతులతో పాటు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ సతి సమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహాలు ఆలస్యంగా చేసుకోవడం వల్ల దంపతుల మధ్య అవగాహన లేకపోవడంతో విడాకులు ఎక్కువ అవుతున్నాయన్నారు. సెల్ ఫోన్లు చూస్తున్నారని, టీవీ చూస్తున్నారని వంటి చిన్న చిన్న



కారణాలతోనే మనస్పర్థలు పెంచుకుని విడాకుల దాకా తెచ్చుకుంటున్నారన్నారు. పెళ్లి వయసు వచ్చిన వెంటనే పెళ్లిళ్లు చేసుకున్న వారికి, ఒక వయసు వచ్చిన తర్వాత దంపతుల మధ్య అవగాహన పెరిగి అన్యోన్య దాంపత్యం సాగిస్తున్నారన్నారు. యువతీ యువకులు ఏదైనా సాధించాలనుకున్నప్పుడు పెళ్లి ఎప్పుడు అడ్డం కాదని గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు. పిల్లలకు చిన్నప్పటినుంచే మంచి అలవాట్లను నేర్పిస్తూ, బాధ్యతలను తెలియజేస్తే వారు పెద్దయ్యాక కూడా వాటిని విస్మరించకుండా, దురాలవాట్లకు లోను కాకుండా సంసార జీవితాన్ని ఆనందంగా గడుపుతారని టీజీ తెలిపారు. ఆవోప ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఈ వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు ఎంతో కష్టపడుతూ, ఎంతో సమన్వయంతో అన్ని ప్రాంతాల ఆర్యవైశ్యులకు సమాచారాన్ని పంపించి ఒక వేదిక మీదికి తీసుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన కాబోయే వధూవరులు తమ జీవిత భాగస్వాములను ఆలోచించి నిర్ణయించుకోవాలని టీజీ వెంకటేష్ కోరారు. ఆవోపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి ఇప్పటిదాకా 3500 కు పైగా అమ్మాయిలు మరియు అబ్బాయిల రిజిస్ట్రేషన్స్ వచ్చినట్టు నిర్వాహకులు తెలిపారు. ఆర్యవైశ్య ప్రముఖులు దేవకి వెంకటేశ్వర్లు, ఇల్లూరు లక్ష్మయ్య, జవహర్ బాబు, ఆత్మకూరు సుబ్రహ్మణ్యం, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై.. గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం..!

**- సర్పంచ్ చెప్పినా వినిపించుకోని వైనం..**

**తుమ్మిగనూరు(కోసిగి), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**

కోసిగి మండలంలోని సరిహద్దు గ్రామమైన తుమ్మిగనూరులో పారిశుద్ధ్యం లోపించింది.. పనులు చేసే విషయంలో గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు గ్రామ సర ్పంచ్ వారం ఈరన్న ఆవేదన వ్యక్తం చేసాడు.. గ్రామంలో రెండు నెలలుగా వీధి లైట్లు వెలుగడం లేదని, ముఖ్యంగా గ్రామంలోని మురికి కాలువల్లో పూడిక పేరుకుని పోయి పారిశుద్ధ్యం లోపించి దోమలు విజృంబిస్తున్నా గ్రామ కార్యదర్శి ఈ విషయాన్ని దాటు వేస్తున ్నట్లు తెలిపారు..కాగా తుమ్మిగనూరు పంచాయతీలో రూ.2 లక్షల నిధులు ఉన్నాయనివీటితో పనులు చేయాలని కార్య దర్శికి సూచిస్తున్నా పెడచెవిన పెడుతున్నాడ



నా ్నరు.. రాత్రి పూట బయటికి రావాలంటేనే లైట్లులేకపోవడంతో ప్రజలు, ఆయా కాలనీ వాసులు భయాందోళన చెందుతున్నారని కావున



గ్రామంలో అభివృద్ధి పనుల పట్ల శ్రద్ద చూపాలని మండల స్థాయి అధికారులకు తెలియజేస్తామన్నారు.. కాగా పంచాయతీలో ఉన్న నిధులను రానున్న వేసవిలో గ్రామంలో నెలకున్న సమస్యలకు వినియోగిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు..

## నేడు ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం

**- అర్జీలు "మీకోసం.ఏపీ.జీవోవి.ఇన్"లో నమోదు చేసుకోవచ్చు**

**- సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబరు 1100**

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధిః**



నేడు నందా ్యల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సి పల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహించ బడుతుందని జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రటనలో తెలిపారు. అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా అన్‌లైన్‌లో మీకోసం.ఏపీ.జివోవి.ఇన్ ద్వారా కూడ సమర్పించ వచ్చన్నారు. అర్జీల పరిష్కారస్ి ్థతిని తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోను లేదా టోల్ ఫ్రీ నంబరు 1100 ద్వారా తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సి పల్ కార్యాలయంలో అధికారులకు అర్జీలు ఇవ్వాలని అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావాల్సిందిగా కలెక్టర్ సూచించారు. జిల్లా కే ంద్రంలో ఉదయం 9.30 గంటలకు జరిగే కార్యక్రమానికి అధికారులందరు తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె సూచించారు.

## హిందువుల మనోభావాలను గౌరవించని వైకాపా నాయకులు

**: పాలకవీటి విజయకుమార్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్**

**కర్నూలు హాస్పిటల్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



పెద్దల సభ సాక్షిగా శాసనమండలిలో వైకాపా సభ్యుల తీరు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందన్నారు చెప్పులు బూట్లు వేసుకొని సాక్షాత్తు కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఫోటోలు పట్టుకొని వైసీపీ నేతలు హిందువుల ..మనోభావాలను దెబ్బతీశారని పాలకవీటి విజయ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల తీర్పున గౌరవించకుండా ప్రజల మనోభావాలతో ఆడుకోవడం వైసిపి నేతల తీరను ఉపేక్షించబోమని అన్నారు ఈ దారుణాన్ని ప్రోత్స హించడం హైందవలోకానికి తీరని అవమానమని అన్నారు..

## నేటి బాలలు క్రీడలతో జీవిత సత్యాలు తెలుసుకుంటారు

**- టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధిః**



నేటి బాలలు క్రీడలతో జీవిత సత్యాలు తెలుసుకుంటారని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫీరోజ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌లో శ్రీసంకల్ ్ప పాఠశాలలో వార్షిక క్రీడాదినోత ్సవం బ్లేజింగ్ రాకెట్స్-2026కు సంబంధించి కార్యక్రమం అత్యంత ఘనంగా ప్రారంభమైంది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్ఎండి ఫరోజ్ శ్రీసంకల్ప్ విద్యాసంస్థల అధినేత సతీమణి రమ్యారెడ్డి, ప్రిన్సి పాల్ దివ్యకోషి, బోధన, బోధనేత సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాని ్న ముఖ్య అతిథి సాదర సత్కారం అనంతరం వారి చేతుల మీదుగా జ్యోతిప్రజ్వలన గావించి క్రీడోత ్సవాని ్న ప్రారంభించారు. క్రీడలు విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని పాఠశాల చైర్మన్ సుధాకర్ సందేశమిచ్చారు. అనంతరం విద్యార్థుల విభాగాల వారిగా వివిధ రకాల క్రీడా పోటీలు కబడ్డీ, కోకో, వాలీబాల్, బాస్కెట్‌బాల్, లాంగ్‌జంపు వివిధ రకాల వినోద క్రీడల్లో పాల్గొని విద్యార్థులు ఉత్సా హంగా రాణించారు. ఈక్రీడోత్సవం రెండు రోజుల పాటు కొనసాగుతుందని 23న ముగుస్తుందన్నారు. క్రీడాపోటీల్లో విజేతలైన ప్రతిఒక్కరికి బహుమతుల ప్రధానోత్స వం జరుగుతుందని పాఠశాల యాజమాన్యం వారు తెలిపారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**మంత్రాలయం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త;**

మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం బూదూరు క్రాస్ రోడ్డు వద్ద రెండు మోటార్ సైకిళ్లు ఢీకొన్న ప్రమాదంలో ఆదోని మండలం నాగనాథనహళ్లి గ్రామానికి చెందిన కురువ భీరప్ప తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు ఆయనను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సల నుంచి కోలుకోలేక మృతిచెందినట్లు వైద్యులు, కుటుంబ సభ్యులు తెలిపారు. కురువ భీరప్ప మృతి పట్ల గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు మున్సి పల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః**

కర్నూలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమం సోమవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి విశ్వనాథ్ ఆదివారం తెలిపారు. కార్యక్రమానికి నగరపాలక చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని కాలనీల్లో మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖీతపూర్వకంగా సమర్పించవచ్చన్నారు.

# ఘనంగా.. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి

**: రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నివాళులు**

**: ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుంచి ఓర్వకల్ విమానాశ్రయం వరకు భారీ కార్ ర్యాలీ**

**కర్నూలు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. రేనాటి వీరుడిగా గుర్తింపు పొందిన ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ భారీ ర్యాలీ, సభలు నిర్వహించారు. కర్నూలు నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుంచి ఓర్వకల్ విమానాశ్రయం సమీపంలో ఉన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం వరకు వందలాది కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు బిర్రు ప్రతాపరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారం మినీత్ రెడ్డి, సంఘటన కార్యదర్శి తూముకుంట ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రారంభ కార్యక్రమం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగింది. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నూలు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు అధికారికంగా పెట్టేలా ప్రభుత్వం నుంచి జీవో విడుదల చేయించే బాధ్యతను తాను తీసుకుంటానని ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యేలు ఎస్.వి. మోహన్ రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు ప్రకటించినప్పటికీ అనివార్య కారణాల వల్ల అధికారిక జీవో విడుదల కాలేదని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసి జీవో విడుదల చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి త్యాగం, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్రను గుర్తుచేసుకుంటూ, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తొలి వీరుల్లో ఒకరిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. ఆయన త్యాగస్ఫూర్తి యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు సంజీవరెడ్డి, నర్వ రమకాంతరెడ్డి, ఎన్జీవో వెంగల్రెడ్డి, బురుజు రామకృష్ణారెడ్డి, పాటిల్ తిరుమలేశ్వర్ రెడ్డి, గంటా మురళీధర్ రెడ్డి, సిద్ధం రాజారెడ్డి, దారా హరినాథ్ రెడ్డి, ఇన్నెం రజనీకాంత్ రెడ్డి, సాయి కుమార్ రెడ్డి, దేవళం కాటి శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పులకుర్తి రంగారెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, గుంజేపల్లి రాజేశ్వర్ రెడ్డి, చల్లా శేషిరెడ్డి, కల్లా నరసింహారెడ్డి, వినీష్ రెడ్డి, పులిచెర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎన్జీవో ప్రభాకర్ రెడ్డి, సదాశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రికి దేవుడంటే భయం లేదు

**నంద్యాల, ఫిబ్రవరి 22,ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దేవుడంటే భయం లేదని కలియుగ దైవమైన వెంకటేశ్వరుని పటాన్ని చెప్పులు, బూట్లు వేసుకుని కౌన్సిల్ తన సభ్యులతో ప్రదర్శింప చేయడము బాదకరమని రాష్ట్ర రోడ్డు భవనాలు పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి మండి పడ్డారు.ఆదివారము నంద్యాల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలలో జరిగిన సమావేశము మంత్రి బిసి జనార్దనరెడ్డి పాల్గొన్నారు.అసెంబ్లీ సమావేశాల్లో బాగంగా కౌన్సిల్ వైసిపి సభ్యులుపాల్గొని అక్కడ ప్రదర్శించిన తీరు ఖండించారు. ఈసందర్భముగా అయనమాట్లాడుతూ ఒక మాజీ ముఖ్యమంత్రి హోదాలో తన సభ్యులుకు మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలి గాని ఇలా హిందువుల సాంప్రదాయాన్ని అగౌరపరచే విదానము చేయాలని సూచించడము చాలా సిగ్గుచేటన్నారు. కల్తినెయ్యి టాపిక్‌ను డైవర్షన్ చేయడానికి స్వామి పటాలు అడ్డు పెట్టుకున్నారని అరోపించారు.కల్తి జరిగిందని సుబ్బారెడ్డి , రసాయాయనాలు కలిశాయని మరి కొందరు చెబుతున్నారు. సభసజావుగా జరుగాడానికి కాదు దానిని ఎలాగైె వాయిదా వేయించాలని కుట్రతో ఇలా చేయించారని అరోపించారు. ప్రపంచ దేశాల్లో కూడా వెంకటేశ్వర స్వామి అంటే ఎంతో భక్తి ఉందని అలాంటి స్వామి పటాన్ని పట్టుకుని చెప్పులు, బూట్లు వేసుకుని ప్రదర్శణ చేయడము చాలా అమానుశమన్నారు. అలాగే జగన్‌మోహన్‌రెడ్డి స్వామి అంటే భక్తిగాని భయం గాని లేదని స్వామి వారికి అచారము ప్రకారము పట్టువస్త్రాలు ఇచ్చే సమయంలో దంపతులు కలిసి ఇవ్వాలని కాని దానిని మంట కలుపుతూ ఈయన ఒక్కడే పట్టువస్త్రాలు అందిస్తారని అరోపించారు. ముఖ్యంగా దేవుడిని అడ్డుపెట్టుకుని రాజకీయాలో చేయడము ఎంతోసిట్టుమాలిన పనో అందరికి అర్థము అవుతుందనిఅరోపించారు. వారి



సభ్యులు చెప్పులు, బూటుల్ల వేసుకున్న తీరు ప్రపంచములో అన్ని మీడియా చానల్స్ చూపించాయని కాని ఇంకా బుకాయించడము ఏమిటని ప్రశ్నించారు.ఇలాంటి వారిని దేవుడు క్షమించడని అన్నారు. ఈకార్యక్రమమలో గౌరు వెంకటరెడ్డి నందికొట్కూరు యంయల్ఎ జయసూర్య, జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యదర్శి యన్‌యండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 1.90 కోట్లతో బీటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కోనేటమ్మపల్లి గ్రామంలో రూ. 1.90 కోట్లతో డిస్ట్రిక్ మినరల్ ఫౌండేషన్ నిధులతో నిర్మాణం చేసే బీటి రోడ్డుకు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి భూమి పూజ చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభ్వుం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని ఈ రోడ్డు నిర్మాణం వలన గ్రామ ప్రజలకు మెరుగైన రాకపోక ల సౌకర్యంఠ పాటు రైతులు తమ పంటలను



సుభంగాఆ మార్కెట్‌కు తరలించుకునేందుకు అవకాశం ఉంటుందని, అంతే కాక ఈ రోడ్డు నిర్మాణం వలన ఉద్యోగులు, విద్యార్థులు అత్యవసర సేవలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. ఎంతో కాలంగా బీటి రోడ్డు కోసం ఎదురు చూస్తున్న గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వడ్డెమాను గ్రామంలో నూతనంగా ప్రతిష్ట జరిగిన అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె దామోదర్‌రెడ్డి, వడ్డెమాను సర్పంచ్ రామచంద్రు, మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, బ్రాహ్మణకొట్కూరు సొసైటి చైర్మన్ మద్దూరు హరిసర్వోత్తమరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, నాయకులు బాస్కర్‌రెడ్డి, సత్యంరెడ్డి, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉయ్యలవాడ నరసిహారెడ్డి త్యాగం యువతకు స్ఫూర్తిదాయకం

**- జిల్లా రెవిన్యూ అధికారి డి రామునాయక్**

**నంద్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధిః**

ఉయ్యలవాడ నరసింహారెడ్డి త్యాగం యువతకు స్ఫూర్తిదాయకమని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతిభారతీయుడి బాధ్యత అని జిల్లా రెవిన్యూ అధికారి డి రాము నాయక్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాలులో స్వాతంత్ర్య సమరయోధుల్లో ఒకరైన ఉయ్యలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ ఉయ్యలవాడ నరసింహారెడ్డి 1806 నవంబరు 24న నంద్యాల జిల్లాలోని రూపనగుడి గ్రామంలో జన్మించారని 1857



తొలి భారత స్వాతంత్ర్య సమరానికి పదేళ్ల ముందుగానే 1846 సంవత ్సరంలో బ్రిటీష్ ఈస్ట్ఇండియా కంపెనీ దోపిడి పాలనకు వ్యతిరేకంగా సాయుధపోరాటం ప్రారంభించిన వీరుడు ఉయ్యలవాడ నరసింహారెడ్డి అన్నారు. ఆయన తిరుగుబాటు 1847 ఫిబ్రవరి 22న ఆయన వీరమరణంతో ముగిసినా, స్వాతంత్ర్య స్ఫూర్తిగా ప్రేరణగా నిలిచిందన్నారు. 1846లో కోవెలకుంట్ల ఖజానాపై దాడిచేసి బ్రిటీష్ అధికారాన్ని సవాల్ చేశారన్నారు. రుద్రవరం వెళ్లెదారిలో ఒక అటవీ అధికారిని హతమార్చిన ఘటన బ్రిటీష్ సర్కార్‌ను కుదిపేసిందన్నారు. బ్రిటీష్ సైన్యం ఆయన కుటుంబ సభ్యులను బంధించగా వారిని రక్షించేందుకు నల్లమల అటవీప్రాంతానికి నరసింహారెడ్డి వెళ్లారన్నారు. చివరికి కోవెలకుంట్లలో అరెస్టై 1847 ఫిబ్రవరి 22న ఆయనను ఉరితీశారన్నారు. తన పెన్షన్ విషయంపై పంపిన వినతిపత్రానికి కోవెలకుంట్ల తహశీల్దార్ అవమానకరంగా స్పందించడం కూడ తిరుగుబాటుకు దారితీసిందని డిఆర్వో తెలిపారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు



**- కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన ఎస్ఐ**

**గడివేముల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త;**

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, చర్యలు తీసుకుంటామని గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం తెల్లవారుజామున జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాల మేరకు మండలంంలో అనుమానస్పద వ్యక్తుల ఇళ్లల్లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో సరైన ధ్రువపత్రాలు లేని 5 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. నేరాలను ముందస్తుగా అరికట్టి ప్రజల రక్షణ, భద్రతకు పోలీసులు ఉన్నారనే బభోసా కల్పించడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం సరఫరా, నాటుసారా తదితర వాటిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. అలాగే ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, చిన్నారులపై జరిగే నేరాలు, బాల్య వివాహాల నిర్మూలన, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు.



## మండల అభివృద్ధికి కోట్లతోనే సాధ్యం

**ప్యాపిలి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**



గత ఎన్నికల్లో అసెంబ్లీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారు. నియోజక వర్గంలోనే ప్యాపిలి డోను బేతంచర్ల మండలాల్లో అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చేస్తూ గ్రామాలలో పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి నిరంతరం శ్రమిస్తున్నారు. నియోజకవర్గంలో అతిపెద్ద మండలం గా గుర్తింపు పొందిన ప్యాపిలి మండలంలోని పలు గ్రామాలకు ఎన్ఆర్జిఎస్ నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పనులను చేపడుతున్నారు. అందులో భాగంగా ప్యాపిలి పట్టణంలో 65 లక్షలతో సిసి రోడ్లు, పెద్దపూజర్ల గ్రామంలో 20 లక్షలు, చిన్నపూజర్ల గ్రామంలో పది లక్షలు, ఏనుగుమర్రి 25 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా రాచర్లకు 20 లక్షలు, ఏన్. రంగాపురం. 25 లక్షలు, మాధవరంకు 15 లక్షలు, జలదుర్గంకు 50 లక్షలు, ఊటకొండకు 10 లక్షలు, చంద్రపల్లి 20 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు వివరించారు. పిఆర్.పల్లికు 30 లక్షలు, గుడిపాడుకు 20 లక్షలు, పోతుదొడ్డికి15 లక్షలు, బూర్గులకు 20 లక్షలు, వెంగలాంపల్లికు 10 లక్షలను ఎన్ ఆర్ జి ఎస్ కింద నిధులు కేటాయించారని తెలిపారు. మండల అభివృద్ధికి కేటాయించిన మూడు కోట్ల 30 లక్షల రూపాయలతో గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. టిడిపి ప్రభుత్వం అభివృద్ధికి పాటు పడుతుందని ఆయన తెలిపారు. మండల అభివృద్ధికి నిధులను మంజూరు చేయించి గ్రామాల గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ఎమ్మెల్యే అభివృద్ధి కారుకునికిగా నిలిచారని టిడిపి అభిమానులు చెప్తున్నారు. తమహాయంలో మండల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి తెలిపారు.

## గాదిలింగేశ్వరస్వామిని దర్శించుకున్న ఆలూరు ఎమ్మెల్యే

**- గాదిలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే**



**హాలహర్వి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త;**

మండలంలోని గూళ్యం గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ సిద్ధలింగేశ్వర, గాదిలింగేశ్వరస్వాముల జోడు రథోత్స వాల సందర్భంగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి గాదిలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే విరుపాక్షికి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలతో సన్మానం చేశారు. ఎమ్మెల్యే విరుపాక్షి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సంవృద్ధిగా కురవాలని, స్వామివారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట వైఎస్సా ర్సీ పీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామిరెడ్డి, కో కన్వీనర్ మల్లికార్జున, వైఎస్సా ర్సీ పీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి యల్లప్ప, మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప, వైఎస్సా ర్సీ పీ నాయకులు వీరేశప్ప, కుమార్, బజారప్ప, కుమార్, దిబ్బలింగ, బసవరాజు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన హ్యాపీ సండే

**కర్నూలు మున్సి పల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్తః**

ప్రజల్లో ఆరోగ్యం ఆనందాన్ని పెంపొందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం హ్యాపీ సండే కార్యక్రమాన్ని పునఃప్రారంభించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. ఆదివారం కొండారెడ్డి బురుజు మధ్యనున్న పార్కులో తొలి హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్యాన్స్, మెగా జానపద గీతాలు, చెస్, కబడ్డీ, సంగీత నృత్యప్రదర్శనలు నిర్వహించి ఉద్యానవన సందర్శకుల్లో ఉత్సా హాన్ని నింపారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హ్యాపీ సండే కార్యక్రమం ద్వారా అన్ని వయస్సుల వారిలో ఆరోగ్యంపై అవగాహన పెంపుతో పాటు సామాజిక సౌహార్థం బలపడుతుందని పేర్కొన్నారు. నగర ప్రజలు ప్రతినెల 2వ, 4వ ఆదివారాల్లో నిర్వహించే ఈకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ప్రజారోగ్యధికారి డా.నాగప్రసాద్ బాబు, ఎం పవన్, డిఈఈ క్రిష్ణలత, పవన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

